ఈనాడు
రాజన్న సిరిసిల్ల

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు



- పట్టణ ప్రధాన కూడళ్ల విస్తరణపై ప్రభావం
- ట్రాఫిక్‌కు తప్పని ఇబ్బందులు
- ప్రజారోగ్య, రహదారులు భవనాలశాఖ మధ్య కుదరని పొంతన

సమన్వయం కుదిరేనా..!

ప్రభుత్వశాఖల మధ్య సమన్వయలేమి రూ. కోట్ల నిధులు వెచ్చించి చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రభావం చూపుతోంది. హడావిడిగా పనులు జరగడం వల్ల నిర్మాణం సక్రమంగా కుదరక సమస్యలు నెలకొంటున్నాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ల అభివృద్ధి పనులు ఇందుకు ఉదాహరణ. వాహనాల రద్దీ నియంత్రణ...పట్టణ ప్రధాన కూడళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, ప్రజారోగ్య శాఖ మధ్య ఏకాభిప్రాయం లేక ఎనిమిది నెలలుగా అభివృద్ధి ఒక అడుగు ముందుకు...రెండడుగులు వెనక్కి అన్న చందంగా మారింది.


బాహ్యవలయ రహదారి కూడలిలో నీటిపైపులైను

ఈనాడు డిజిటల్, సిరిసిల్ల

జిల్లా కేంద్రంలో రూ.45కోట్ల వ్యయంతో చేపడుతున్న ప్రధాన రహదారుల విస్తరణ.. కూడళ్ల అభివృద్ధి పనులు కొలిక్కి రావడంలేదు. హడావిడి పనులు.. రహదారులు భవనాలు, ప్రజారోగ్యాశాఖల మధ్య సమన్వయం కొరవడటంతో చేసిన పనులే మళ్లీమళ్లీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో నిత్యం రద్దీగా ఉండే పట్టణంలో ప్రజలకు సమస్యలు తప్పడంలేదు. మరోవైపు జిల్లాలో ఏ పని సైతం గడువులోపు పూర్తికావడంలేదనే విమర్శలున్నాయి. ఇదేమంటే ఒక్కో శాఖది ఒక్కో రకమైన సమాధానం. మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కేంద్రం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారు. సిరిసిల్ల-సిద్దిపేట, కామారెడ్డి రహదారులను 80ఫీట్లు, 100ఫీట్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. దీనికోసం పురపాలకశాఖ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సరైన స్పష్టత ఇవ్వకపోవడం... ప్రధాన కూడళ్లలో మార్కింగ్‌లో అనేక లోటుపాట్లు ఉండటంతో సెట్‌బ్యాక్‌పై సందిగ్ధం నెలకొంది. మార్కింగ్, భవనాల తొలగింపు పని పూర్తయిందని.. రహదారులు భవనాలశాఖ అధికారులు నిర్ణీత నమూనాలో రహదారుల విస్తరణ, మురుగు కాల్వలు, కూడళ్ల విస్తరణ పనులు చేస్తున్నారు. రూ.1కోటి నిధులతో పట్టణంలోని అంబేడ్కర్, గాంధీ, వేములవాడ బాహ్యవలయ రహదారి కూడళ్ల ఆధునికీకరణకు ప్రైయివేటు ఆర్కిటెక్చర్ల సాయంతో నమూనాలను తయారుచేయించారు. నేతన్న కూడలిని రూ.50లక్షలతో విస్తరణ, ఆధునికీకరణ పనులను పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేయనున్నారు. అంబేడ్కర్, గాంధీ, వేములవాడ బాహ్యవలయ రహదారిలో కూడళ్ల అభివృద్ధి పనులు రెండు నెలక్రితమే పూర్తయ్యాయి.

ప్రణాళికా లేమి

రహదారులు భవనాలశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న మూడు కూడళ్ల అభివృద్ధిలో ప్రణాళికాలేమి కొట్టొచ్చినట్లు కనబడుతోంది. అంబేడ్కర్, గాంధీ కూడలి విస్తరణ, అభివృద్ధిలో మూడు వరుసల రాతి కట్టడంతో నిర్మించారు. వీటి మధ్యలో నీటి తుంపరలను ఏర్పాటు చేయడం.. చుట్టూ గడ్డి.. అందమైన పూల మొక్కలతో అలంకరించేలా నమూనాలో చూపించారు. కాగా కూడలి నిర్మాణం పూర్తిగా ఎత్తుగా మారింది. దీనికితోడు మధ్యలో నీటిని తుంపరల కోసం ప్రత్యేక నిర్మాణాలు ఏమీ చేపట్టకుండానే మట్టితో నింపారు. ఇటీవల మంత్రి నమూనాలు తయారు చేసిన వారిని పరిశీలనకు పంపగా.. నమూనాలకు నిర్మాణాలకు పొంతనలేకుండా ఉన్నాయని పలు మార్పులు సూచించారు. దీంతో రాతికట్టడం ఒక వరుసను తొలగించి.. నీటి పైపులు ఏర్పాటు చేయడంతోపాటు మధ్యలో నీటి తుంపరల ఏర్పాటుకు ఖాళీ స్థలం ఉండేలా మట్టిని తొలగించారు. కూడళ్ల ప్రాంతంలో నీటి పైపులైన్లను ముందే ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. రెండుశాఖల మధ్య ప్రణాళికాలేమితో ప్రస్తుతం చేసిన పనులనే మళ్లీ మిగతా 2లో..

 
సమావేశంలో పాల్గొన్న అధికారులు; మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి కృష్ణభాస్కర్

హరితహారంపై నిర్లక్ష్యం తగదు

ఈనాడు డిజిటల్, సిరిసిల్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం పథకం అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని జిల్లా పాలనాధికారి డి.కృష్ణభాస్కర్ అన్నారు. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పథకాల ప్రగతిపై శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను కాపాడుకుంటూ వృక్షాలుగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతీ ప్రభుత్వ అధికారిపై ఉందని తెలిపారు. మొక్కల సంరక్షణలో ప్రధాన బాధ్యత మండల పరిషత్తు అభివృద్ధి అధికారులదేనని..ప్రభుత్వ శాఖల వారీగా నిర్ణయించిన జాబితా ప్రకారం హరితహారం విజయవంతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంచాయతీలు 14వ ఆర్థిక సంఘం నిధులతో ట్యాంకర్ల ద్వారా మొక్కల సంరక్షణకు నీటి తడులు అందించాలని సూచించారు. అధికారులు గ్రామ పర్యటనలో విధిగా గ్రామాల్లో మొక్కలు నాటిన ప్రదేశాలను పరిశీలించి వాటి స్థితిగతులను రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామాల్లో పని కావాలనే ఉపాధి కూలీలకు నిర్ణీత సమయంలోగా పనులు కల్పించాలని సూచించారు. స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ, మధ్యాహ్నభోజన వంట గదులు, ఇంకుడుగుంతలు, ఉపాధిహామీ పనుల ప్రగతిపై సమీక్ష జరిగింది. ఇంకుడుగుంతల నిర్మాణంలో బోయినపల్లి, చందుర్తి, వేములవాడలు పూర్తిగా వెనకబడ్డాయని ఆయా మండలాల అధికారులను ప్రశ్నించారు. ఇంకుడుగుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీల లక్ష్యాలను పూర్తిచేయాలి

జిల్లాలో స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యంలో పూర్తిగా వెనుకబడి ఉందని పేర్కొన్నారు. బ్యాంకు లింకేజీలో జిల్లా ఈ ఆర్థిక సంవత్సరం రూ.165.93కోట్లు మిగతా 2లో..

అతివలకు ఆరోగ్య రక్ష — 3లో

ఆయన శిక్షణ అదుర్స్ — 8,9లో

యువ.. నూతన తోవ — 11లో


సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వేదికపై మంత్రి ఈటల, ఎమ్మెల్యే గంగుల

- ఉద్యమాన్ని భుజాన మోసిన చరిత్ర ఉమ్మడి జిల్లాదే
- ప్రజల సంక్షేమమే అజెండాగా పని చేస్తున్నాం
- రాష్ట్ర మంత్రులు తుమ్మల, ఈటల

నిధులు అడిగే హక్కు కరీంనగర్‌కే ఉంది

ఈనాడు, కరీంనగర్ , కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే

తెలంగాణ ఉద్యమం ఆవిర్భావం నుంచి.. 14 ఏళ్ల పాటు సాగిన పోరులో ఎక్కడా వెనుకంజ వేయకుండా.. ఉద్యమ పతాకాన్ని కింద పడకుండా.. . భుజాన మోసిన ఖ్యాతి కరీంనగర్ జిల్లాదని.. ఇక్కడ అభివృద్ధి పనులకు నిధులు అడగడం... కాదు ఆజ్ఞాపించే అధికారం జిల్లా ప్రజలకు ఉందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఈటల రాజేందర్ అన్నారు. మానేరుపై రూ.149 కోట్లతో నిర్మించనున్న తీగల వంతెన.. రూ.34 కోట్లతో నిర్మించనున్న కమాన్-సదాశివపల్లి రహదారికి మంత్రులు శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ కూడలి వద్ద ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిధిలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో భారీ మొత్తంలో నిధులు పెడితే ఎలా సాధ్యమవుతుందని కాంగ్రెస్ నేతలు ఆశ్చర్యపోయారని, మీరు ఆశ్చర్యపోండి.. మేం చేసి చూపుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారని.. ఇప్పుడు దానిని ఆచరణలో పెట్టామన్నారు. ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ నేతలు గొర్రెలు పంపిణీ చేస్తుంటే అవహేళన చేస్తున్నారని.. కులాలు...మతాలు.. ప్రాంతాలుగా చీల్చి లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కరీంనగర్ పేరు చెబితేనే ఒళ్లు పులకరిస్తుందని, ఎన్ని జన్మలెత్తినా.. తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా కరీంనగర్ రుణం తీర్చుకోలేనని మిగతా 2లో..

నిధులు అడిగే హక్కు కరీంనగర్‌కే ఉంది

(మొదటి పేజీ తరువాయి) కేసీఆర్ చెప్పారని, అందుకే జిల్లా అభివృద్ధి విషయంలో నిధుల మంజూరుకు వెనుకాడడం లేదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కరీంనగర్‌కు వచ్చిన ముఖ్యమంత్రి తెరాస ఎమ్మెల్యే రసమయి.. కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అడిగిన వంతెనలు మంజూరు చేశారని, రాజకీయ వివక్ష చూపలేదన్నారు. ఇటీవల జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులమంతా కలిసి ప్రగతి భవన్‌కు వెళ్తే అందరికీ అన్నం పెట్టి అయిదు గంటలు చర్చించి జిల్లా అభివృద్ధికి రూ.500 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. మురికి కూపంగా ఉన్న ఈ ప్రాంతాన్ని తెలంగాణకు మణిహారంగా మార్చే క్రమంలో తీగల వంతెనకు నిధులు మంజూరు చేశామని... ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి గుజరాత్‌లోని సబర్మతి నదిని పరిశీలించి వచ్చాక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళితే వెంటనే రూ.500 కోట్ల విలువైన మానేరు రివర్ ఫ్రంట్‌కు ఆయన అనుమతిచ్చారని తెలిపారు. త్వరలోనే దానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు.. కాళేశ్వరం.. ధర్మపురి.. వేములవాడ.. కొండగట్టు గుళ్లు.. మానేరు రివర్ ఫ్రంట్.. తీగల వంతెన.. ఎలగందుల ఖిలాతో ఉమ్మడి కరీంనగర్ తెలంగాణలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవనుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాల్లోని 13 నియోజకవర్గాలను గెలిపించి ముఖ్యమంత్రికి ఇస్తామన్నారు. సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కుమ్మరి వాములో తుమ్మలు మొలిచేను అని పాడుకున్నామని... ఇప్పుడు తుమ్మల పాలనలో రహదారులు, ఫ్లైఓవర్లు... తీగల వంతెనలు మొలుచుకొస్తున్నాయన్నారు. ఈ అభివృద్ధిని చూసి పొన్నం ప్రభాకర్‌కు ఆక్సిజన్ ఎక్కించే పరిస్థితి వస్తుందన్నారు. జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ మాట్లాడుతూ కలకత్తాకు వెళ్లి హౌరా బ్రిడ్జి చూడాలనుకుంటామని.. తానూ అలా అనుకున్నానని, కానీ ఇప్పుడు కరీంనగర్‌లోనే అలాంటి వంతెన రావడం ఊహించలేకపోతున్నామన్నారు. ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ కమలాకర్, రసమయి పట్టుదలతో పని చేసి ఏడాదిలో వంతెన పనులు పూర్తి చేయించాలన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మంత్రులు తుమ్మల, ఈటల సహకారంతో రూ. వందల కోట్లతో రహదారులు, తీగల వంతెన, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో అభివృద్ధి కేంద్రంగా కరీంనగర్ మారుతుందన్నారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వస్తే ఏం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సాగుతున్న అభివృద్ధి ఆ మాటలకు సమాధానమని పేర్కొన్నారు. సమావేశంలో మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ అక్బర్ హుసేన్, కమిషనర్ శశాంక, జడ్పీటీసీ సభ్యుడు ఎడ్ల శ్రీనివాస్, ఎంపీపీ వాసాల రమేశ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, కార్పొరేటర్లు యాదగిరి సునీల్‌రావు, ఆకుల ప్రకాశ్, నేతికుంట కళావతి, కట్ల విద్య, గూడూరి శారద, ఎడ్ల సరిత, తాటి ప్రభావతి, బోనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. శంకస్థాపన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ.. ర.భ. అధికారులు పాల్గొన్నారు.




కరవాలాన్ని చూపుతున్న మంత్రి తుమ్మల



సభకు హాజరైన ప్రజలు

అలరించిన ఆటాపాటా...

బహిరంగ సభ వేదిక వద్ద సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు.. కోలాటం... విద్యార్థినుల ప్రత్యేక ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి... మంత్రులు సైతం చిన్నారుల నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. సభ ఆలస్యమవుతుందనే భావనతో చిన్నారుల నృత్యాలు ఆపాలని చెబుతుండగా మంత్రులు ఈటల, తుమ్మల మాత్రం నృత్యాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం చిన్నారులను అభినందించారు. కళాకారులను సన్మానించారు. మంత్రి తుమ్మలకు తీగల వంతెన నమూనాను బహూకరించి సన్మానించారు. సిక్కు సోదరులు కరవాలాన్ని మంత్రి తుమ్మలకు అందజేశారు. మంత్రి తుమ్మలకు గంగుల యువసేన ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ప్రదర్శనతో స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తీగల వంతెన నమూనాను మంత్రి తుమ్మల తిలకించారు. కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులను నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు నిర్మాణ ప్రదేశాన్ని మంత్రులు పరిశీలించారు.



ఇంద్రజాలం ప్రదర్శిస్తున్న ప్రదర్శకుడు హరేరామ్

మూఢ నమ్మకాలలో శాస్త్రీయత లేదు

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: మూఢనమ్మకాలలో శాస్త్రీయత లేదని, మూఢనమ్మకాలను నమ్మవద్దని మానవతావాది బాబు గోగినేని అన్నారు. పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో శనివారం జరిగిన జన విజ్ఞాన వేదిక 15వ రాష్ట్ర మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేవీవీ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలలో శాస్త్రీయత లేదని నిరూపించేందుకు ఏర్పాటు చేసిన ఇంద్రజాల ప్రదర్శనను చూసేందుకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు మహిమ, మూఢనమ్మకాలు, దొంగబాబాలు నమ్మవద్దని సూచించారు. ప్రశ్నించేతత్వం అలవరుచుకోవాలన్నారు. సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. మూఢనమ్మకాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ సామల పావని, వైస్ ఛైర్‌పర్సన్ తవుటు కనకయ్య, జేవివి జాతీయ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, జాతీయ గౌరవ అధ్యక్షులు రామ్మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా రామారావు, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా వాలీబాల్ విజేత గంగాధర

నర్సింగాపూర్(బోయినపల్లి): బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా వాలీబాల్ పోటీల్లో గంగాధర జట్టు విజేతగా నిలిచింది. శనివారం నిర్వహించిన ఫైనల్‌లో గంగాధర జట్టు ఊటూరు జట్టుపై గెలుపొందింది. పోటీల్లో 32 జట్లు పాల్గొన్నాయి. విజేత జట్టుకు ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, గ్రామ సర్పంచి బొజ్జ లక్ష్మీరాజం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమన్వయం కుదిరేనా..!

(మొదటి పేజీ తరువాయి) మళ్లీ చేస్తున్నారనే విమర్శలున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గాంధీవిగ్రహం వద్ద సిద్దిపేట, ఇల్లంతకుంట, తంగళ్లపల్లి వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు స్టేజీ ఉంది. పక్కనే మార్కెట్ ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



నీటి తుంపర నిర్మాణాలకు తొలగించిన మట్టి

పనుల జాప్యంపై మంత్రి అసంతృప్తి

డిసెంబరు 1న హైదరాబాద్‌లో జరిగిన జిల్లా ఉన్నతాధికారుల సమావేశంలో జిల్లా కేంద్రంలో జరుగుతున్న రహదారుల విస్తరణ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి పనుల జాప్యంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారులు భవనాలు, ప్రజారోగ్యశాఖ అధికారుల్లో సమన్వయం కొరవడిన విషయం బహిర్గతమైంది. జరుగుతున్న పనులతో పట్టణ ప్రజలు అసౌకర్యాలకు గురికాకుండా చూడాలని అన్నారు. మరోవైపు జనవరి1 నుంచి సిరిసిల్ల-కామారెడ్డి, సిద్దిపేట మార్గంలో మిషన్‌భగీరథ ప్రధాన పైపులైను పనులు పూర్తిచేసి..ట్రయల్‌రన్ చేసేందుకు సన్నద్ధం కావాలని జిల్లా పాలనాధికారి ఈనెల 28న ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ట్రయల్‌రన్‌లో పైపులైనులో లోపాలుంటే సరిచేసి.. ఆ వెంటనే రహదారులు భవనాలశాఖ ఆధ్వర్యంలో రహదారి నిర్మాణం పనులను జనవరి 26లోపు పూర్తిచేయాలని సూచించారు.

హరితహారంపై నిర్లక్ష్యం తగదు

(మొదటి పేజీ తరువాయి) ఇవ్వాల్సి ఉండగా...డిసెంబరు నెలాఖరు నాటికి రూ.89.84కోట్లు మాత్రమే అందించినట్లు తెలిపారు. త్వరితగతిన అనుకున్న లక్ష్యాన్ని పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. స్త్రీ నిధిలో ఈ ఏడాది రూ.55.51 కోట్ల రుణ లక్ష్యానికి రూ.25.36కోట్లు మాత్రమే ఇవ్వగలిగినట్లు తెలిపారు. జనవరి 20లోపు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో బి.రవిందర్, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగయ్య

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలేదీ

సిరిసిల్ల(విద్యానగర్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ(సీపీఎం) రాష్ట్ర కార్యదర్శి జి.నాగయ్య విమర్శించారు. స్థానిక శివనగర్ శివాలయంలో శనివారం పార్టీ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు జెండా ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నల్ల ధనాన్ని వెలికి తీసేందుకు కేంద్ర ప్రభుత్వం నోట్లు రద్దు చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ నష్టపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్న రెండు పడకల ఇళ్లు, దళితులకు ఇస్తానన్న భూమి, యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.వి.రమణ, కూరపాటి రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి పంతం రవి, నాయకులు మూషం రమేష్, ఎల్లారెడ్డి, అరుణ్ కుమార్, నాగరాజు, అరుణ్, గణేష్ పాల్గొన్నారు.



ధర్మారంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి మారుతీరావు

మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలి

ధర్మారం, నిజామాబాద్ (కోనరావుపేట), న్యూస్‌టుడే: మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి మారుతీరావు అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం, నిజామాబాద్ ఆరోగ్య కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలలోని రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వాకబు చేశారు. గ్రామాలలో గర్భిణుల గుర్తింపు, వారికి అందిస్తున్న వైద్య సేవలు, రిజిష్టర్ల నమోదు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణ కాన్పులకు గర్భిణులు ఆసుపత్రికి వచ్చేలా గ్రామాలలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆయన వెంట హెల్త్ సూపర్‌వైజర్ చారి, ఏఎన్ఎంలు గంగాదేవి, జ్యోతి తదితరులు ఉన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు: జాతీయ జెండాతో సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్


సామాజిక దురాచారాల నిర్మూలనపై ప్రదర్శన

జ్యోతినగర్, న్యూస్‌టుడే: సామాజిక దురాచారాలు నిర్మూలించాలంటూ ఎన్టీపీసీ మేడిపల్లి కూడలిలో శనివారం విద్యార్థులు ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. కృష్ణానగర్‌లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి ప్రదర్శనగా బయల్దేరి మేడిపల్లి కూడలి వద్దకు చేరుకున్నారు. కట్నం వేధింపులు, మహిళలు, యువతులపై జరుగుతున్న దాడులు, బాలకార్మిక వ్యవస్థ, రాగింగ్‌ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ధరించి ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ మాట్లాడారు. విద్యార్థుల్లో చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాతో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రవికుమార్, రామగుండం సీఐ వాసుదేవరావు, ఎస్సై చంద్రకుమార్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అతివలకు ఆరోగ్య రక్ష

- మహిళా సంఘాలకు 'సామాజిక ప్రయోజక నిధి'
- తక్షణ వైద్యం పొందే వెసులుబాటు
- రూ.25 వేల వరకు ఆర్థిక సాయం



సమావేశమైన గ్రామ సంఘ సభ్యులు

న్యూస్‌టుడే, కోర్టుచౌరస్తా(కరీంనగర్)

మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక చేయూతకు ప్రభుత్వం ఒక్కో సక్షేమ కార్యక్రమం చేపట్టి అమలు చేస్తోంది.. రోజూ కుటుంబంలోని భార్య,భర్త కలిసి పని చేస్తేనే పూట గడిచే పరిస్థితిలో కొందరు సభ్యులు ఉన్నారు.. అలాంటి వారికి అనుకోకుండా జబ్బు చేస్తే వారు ఆసుపత్రికి వెళ్లాలంటే బిల్లులకు జంకే వారు.. పరిస్థితి విషమిస్తే తెలిసిన వారి వద్ద అప్పు చేసి ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి వారి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని వారిని ఆర్థికంగా ఆదుకోవటానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాలో సామాజిక ప్రయోజక నిధిని ఏర్పాటు చేయనుంది. మహిళా సభ్యుల కుటుంబ అవసరాలకు ప్రధానంగా ఆరోగ్య రక్షణకు ఈ నిధి ద్వారా ఆసుపత్రుల బిల్లులు చెల్లించనుంది.

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలు ఎక్కువగా వ్యవసాయ, వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తుంటారు. వారికి వచ్చే కొద్ది మొత్తం సంపాదనలోనే కొంత పొదుపు చేసుకునేందుకు స్వయం సహాయక సంఘాల్లో చేరుతున్నారు. పదోపరకో కూడబెడుతున్నారు. కాని వారికి, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. పెద్ద పెద్ద జబ్బులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స తీసుకుంటున్నా, ఇతర వ్యాధులకయ్యే ఖర్చులూ తడిసిమోపెడవ్వడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక నుంచి అలాంటి ఇబ్బంది లేకుండా మహిళా సంఘాల సభ్యురాళ్లకు ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తూ రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. సంఘం సభ్యురాలు తీసుకున్న ఈ సహాయాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరమూ లేదు.

ఉమ్మడి జిల్లాలో..

మండల మహిళా సమాఖ్యలు : 65

గ్రామైక్య సంఘాలు 2,409

స్వయం సహాయక సంఘాల సభ్యులు 6,38,831

గ్రామైక్య సంఘం సిఫారసుతో

మండల మహిళా సమాఖ్య(ఎంఎంఎస్) పరిధిలో ప్రతి గ్రామానికి ఒక గ్రామైక్య సంఘం(వీవో) ఉంటుంది. ప్రతి గ్రామంలో 15 నుంచి 30 వరకు స్వయం సహాయక సంఘాలు(ఎస్‌హెచ్‌జీ) ఇందులో సభ్యులుగా ఉంటాయి. అదే ఎక్కువ సంఘాలు ఉంటే మరో గ్రామైక్య సంఘంగా ఏర్పడుతుంది. ఇలా ఎస్‌హెచ్‌జీలను బట్టి వీవోలు ఏర్పడుతుంటాయి. అవసరమైన మహిళలకు గ్రామైక్య సంఘం తీర్మానం ద్వారా ఆర్థిక సాయం అందుతుంది. అందుకు వీవోఏనే సిఫారసు చేయాల్సి ఉంటుంది. స్త్రీనిధి ద్వారా వచ్చే కమీషన్‌లో 0.25 శాతం డబ్బులు సామాజిక ప్రయోజక నిధికి కేటాయించనున్నారు. ఇలా ఉమ్మడి జిల్లాలో రూ.3.25 కోట్ల వరకు లాభం వస్తోంది. ఈ కమీషన్ డబ్బును నిధికి కేటాయించనున్నారు.

మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది..

-రేణుక, జిల్లా సమాఖ్య కార్యదర్శి, సైదాపూర్ మండలం



మహిళా సంఘ సభ్యులను ఆరోగ్యపరంగా ఆదుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మహిళల్లో ఆత్మస్థైర్యం పెరగనుంది. గతంలో జ్వరం, చిన్నపాటి జబ్బు చేసినా ఆసుపత్రి బిల్లులకు భయపడి వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లే వాళ్లు కాదు.. ఇక నుంచి అలాంటిది లేదు. చిన్నపాటి జబ్బు చేసినా గ్రామైక్య సంఘం తీర్మానం ద్వారా డబ్బులు తీసుకొని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు వెళ్లనున్నారు. సభ్యురాలితో పాటు కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా వైద్యం చేయించుకునే అవకాశం దక్కడంతో సంఘాల కుంటుంబాల్లో ఒకింత ఆనందం వెల్లివిరియనుంది.

ఎంతోమందికి తక్షణ వైద్యం

-విజయలక్ష్మీ, సంఘ సభ్యురాలు, సోమవారం గ్రామం,, సైదాపూర్



గతంలో తోటి సంఘ సభ్యురాలికి జబ్బు చేస్తే ఆమె వద్ద చిల్లి గవ్వ లేక.. ఆసుపత్రికి వెళ్లలేక ఇంట్లోనే నాటు వైద్యం చేయించుకుంది. చివరకు మృతి చెందింది. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో ఇలాంటి ఎంతో మంది మహిళలకు తక్షణ వైద్యం చేయించుకునే అవకాశం లభించడంపై సంతోషంగా ఉంది. ఈ పథకాన్ని త్వరగా అధికారులు అమలులోకి తీసుకురావాలి.

త్వరలో అమలు చేయనున్నాం

-ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, కరీంనగర్.



స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైద్య ఖర్చులకు చేయూతనందించటానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం త్వరలో అమలు కానుంది. సంఘం సభ్యులకు ఈ పథకం కొండంత అండగా ప్రయోజనం చేకూరనుంది. పేద కుటుంబాల ఆరోగ్యం కోసం ఆర్థికంగా సహాయం చేయటంతో సభ్యుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందనుంది. పకడ్బందీగా పథకాన్ని అమలుచేయటానికి కృషి చేస్తాం.



గెలుపొందిన పెద్దపల్లి జట్టు

క్రికెట్ పోటీల విజేతలు పెద్దపల్లి, జగిత్యాల

జ్యోతినగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన జి.వెంకటస్వామి స్మారక తెలంగాణ టి-20 క్రికెట్ లీగ్ పోటీల విజేతలుగా పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలు నిలిచాయి. గత రెండు రోజులుగా ఎన్టీపీసీ పీటీఎస్‌లోని మహాత్మగాంధీ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన తుది పోరులో ఉదయం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల క్రికెట్ జట్లు తలపడ్డాయి. జగిత్యాల టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన సిరిసిల్ల జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది. 98 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జగిత్యాల 19 ఓవర్లలోనే 3 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసి విజేతగా నిలిచింది. నవీన్ 28 పరుగులు చేయగా, తిరుపతి 3 వికెట్లు తీసి 11 పరుగులు చేశాడు. జగిత్యాల జట్టులో శేఖర్ 54 పరుగులు చేశాడు. అనంతరం మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో పెద్దపల్లి, కరీంనగర్ జట్లు తలపడ్డాయి. పెద్దపల్లి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించింది. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. 139 పరుగుల లక్ష్యంతో బరిలోకి కరీంనగర్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 120 పరుగులు మాత్రమే చేసి ఓటమి చవి చూసింది. విజేతగా నిలిచిన పెద్దపల్లి జట్టులో కిశోర్ 4 ఓవర్లలో 4 వికెట్లు తీసి మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్‌గా పేరుతెచ్చుకున్నారు. కరీంనగర్ జట్టులో అజయ్ 63, విష్ణు 29 పరుగులు చేసి 3 వికెట్లు తీశాడు. పరుగులు చేశాడు. కిశోర్, సంతోష్ ఎంపైర్లు కాగా, క్రికెట్ సమన్వయకర్తలుగా కిరణ్‌కుమార్, సుధేష్‌లు వ్యవహరించారు. అదనపు జీఎం రమేష్ గెలుపొందిన జట్లను అభినందించారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



శిరీషను అభినందిస్తున్న ప్రిన్సిపల్ దీనా

ధర్మారం : జనవరి 4 నుంచి 9 వరకు దిల్లీలో పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే హ్యాండ్ బాల్ పోటీలకు ధర్మారం ఆదర్శ పాఠశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని భూక్య శిరీష ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దీనా తెలిపారు. అండర్-19 విభాగంలో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఆమె ప్రాతినిధ్యం వహించనుంది. ఈ నెల 23 నుంచి 25 వరకు వరంగల్ జిల్లా తొర్రూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటినందుకు శిరీశను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు శనివారం పాఠశాలకు నిర్వాహకులు వర్తమానం పంపారు. ఈ నేపథ్యంలో శిరీషకు పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు బైకెన కొమురయ్య, సంజీవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన కరీంనగర్ జట్టు క్రీడాకారులు



వాటర్‌పోలో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

రాష్ట్రస్థాయి ఈత పోటీల విజేత రంగారెడ్డి

రన్నరప్‌గా హైదరాబాద్ జట్టు

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీల్లో కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన జూనియర్స్, సబ్-జూనియర్స్ 3వ రాష్ట్ర స్థాయి ఈత పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. పాత పది జిల్లాల నుంచి సుమారుగా 300 మంది బాలబాలికలు హాజరయ్యారు. పోటీల్లో 425 పాయింట్లతో రంగారెడ్డి ఛాంపియన్‌గా నిలవగా, 265 పాయింట్లతో హైదరాబాద్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ఇక్కడే అండర్-19 విభాగం క్రీడాకారులకు సైతం వాటర్ పోలో ఎంపిక పోటీలను నిర్వహించి దక్షిణభారత స్థాయి పోటీలకు రాష్ట్రజట్టును ఎంపిక చేశారు. రెండు రోజుల పాటు కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఈత పోటీలతో స్టేడియంలో సందడి వాతావరణం ఏర్పడింది. విజేతగా నిలిచిన క్రీడాకారులకు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, అదనపు డీసీపీ పి.సంజీవ్‌కుమార్, వైద్యులు ప్రదీప్‌కుమార్ హాజరై బహుమతులను అందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో పాటు వాటితో కలిగే ఉపయోగాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో జరిగే దక్షిణ భారత స్థాయి పోటీల్లో సైతం క్రీడాకారులు పతకాలు సాధించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అతిథులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, పెద్దపల్లి డీవైఎస్‌వో రాజవీరు, ఒలంపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ బాధ్యులు హన్మంతరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీ అందుకుంటున్న రంగారెడ్డి క్రీడాకారులు

కరీంనగర్ జట్టుకు 17 పతకాలు : రెండు రోజుల పాటు కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన జూనియర్స్, సబ్-జూనియర్స్ విభాగం పోటీల్లో కరీంనగర్ జట్టుకు చెందిన బాలబాలికలు 17 పతకాలను సొంతం చేసుకున్నారు. శ్రీకాంత్‌నాయక్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్(రజత),50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్(రజత), 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్(రజత), టి.సాయితరుణ్ 50 మీటర్ల ఫ్రీ స్టైల్ (రజత), 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో(కాంస్య), హర్షిందర్‌సింగ్ 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో(కాంస్య), మోహన్‌బాబు 50 మీటర్ల బట్టర్‌ఫ్లైలో(కాంస్య), 200 మీటర్ల బట్టర్‌ఫ్లైలో(కాంస్య), ప్రియాంక 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో(కాంస్య), ఎల్.అనుదీప్ 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో(కాంస్య), మీనా గ్రూప్-5 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో (కాంస్య), సాత్విక్‌రాజు జట్టు గ్రూప్-3 బెస్ట్‌స్ట్రోక్‌లో(కాంస్య), గ్రూప్-2×100 మిడ్ రిలేలో శ్రీకాంత్ జట్టు(4 కాంస్య) పతకాలను సాధించారు.

ఈ క్రీడాకారులు ప్రత్యేకం : రంగారెడ్డి జట్టుకు చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జె.జశ్వంత్‌రెడ్డి ఏడు అంశాల్లో పాల్గొని 7 పసిడి పతకాలను సొంతం చేసుకున్నాడు. అదేవిధంగా బి.సాయినిహార్ 6 అంశాల్లో పాల్గొని 6 పసిడి పతకాలను సొంతం చేసుకున్నాడు.

సిరిసిల్ల

గొల్లపల్లిలో ద్విచక్రవాహనం దహనం

గొల్లపల్లి(ఎల్లారెడ్డిపేట): ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఓ ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దహనం చేశారు. తెలంగాణ ఐకాస మండల శాఖ అధ్యక్షుడు దాసరి గణేశ్ తన ఇంటి ఎదుట ద్విచక్రవాహనాన్ని నిలపగా దుండగులు పెట్రోలు పోసి నిప్పంటించారు. దీంతో వాహనం పాక్షికంగా కాలిపోయింది. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఘనంగా పెన్షనర్స్ డే

సిరిసిల్ల(విద్యానగర్): తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చిట్నేని శ్రీనివాస్‌రావు అధ్యక్షతన శనివారం పెన్షనర్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిరిసిల్ల పురపాలక సంఘం కమిషనర్ కె.వి.రమణాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగులు స్వచ్ఛ భారత్‌లో భాగస్వాములు కావాలని కోరారు. డీటీవో విజయ సారథి, ఎస్టీవో హజూర్, తిరుపతి, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారిపై చర్యకు సభ్యుల తీర్మానం

గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదన



సమావేశంలో మాట్లాడుతున్న సెస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి

సిరిసిల్లగ్రామీణం, న్యూస్‌టుడే: సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లోని రైతుల నుంచి డ్రిప్, స్ప్రింక్లర్లు, ఇతర రాయితీల కోసం ఉద్యానశాఖ అధికారి డబ్బులు తీసుకొని ఆ ధ్రువపత్రాలు, డబ్బులకు సంబంధించిన డీడీలను ఉన్నతాధికారులకు పంపించ లేదని మండల సభ్యులు అన్నారు. సుమారు రూ.9 లక్షల వరకు స్వాహా చేసినట్లు నిరూపణ కావడంతో ఉద్యానశాఖ అధికారిని సస్పెండ్ చేశామని ఉద్యానశాఖ అధికారిని నిరోష పేర్కొనడంతో అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల సభ తీర్మానం చేసింది. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ జూపల్లి శ్రీలత, ఎంపీడీవో మదన్‌మోహన్ పేర్కొన్నారు. శనివారం సిరిసిల్ల మండల పరిషత్తు కార్యాలయంలో సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల సర్వసభ్యసమావేశం ఎంపీపీ జూపల్లి శ్రీలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో వివిధ శాఖలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. ముందుగా వ్యవసాయ శాఖకు సంబంధించి నివేదిక చదివిన తర్వాత వైస్ ఎంపీపీ భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాల మాదిరిగా కాకుండా పెద్ద మండలమైన తంగళ్లపల్లి మండలానికి రాయితీపై వచ్చే ట్రాక్టర్ల సంఖ్యను పెంచాలన్నారు. ఉద్యానశాఖలో రాయితీపై స్ప్రింక్లర్లు, డ్రిప్, పట్టు పరిశ్రమకు, మల్బరీ సాగుకు కావాల్సిన పరికరాలు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వాటికోసం రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి నిరోష తెలిపారు. గ్రామాల్లో ఉన్న ఇళ్లను కొందరు అమ్ముకొని పట్టణాల్లో స్థిరపడ్డారని కొనుగోలు చేసిన వారిపేరిట ఇళ్లు మార్పిడి కావడంలేదని సర్పంచులు అన్నారు. స్పందించిన సెస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి గ్రామాల్లో క్రయవిక్రయాలకు సంబంధించిన ఇళ్లకు సంబంధించి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.14 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఏ గ్రామాల్లో సీసీరోడ్లు అవసరం ఉన్నాయో గుర్తించి వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఎంపీడీవో మదన్‌మోహన్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేసుకున్న లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని, గత మూడు సర్వసభ్య సమావేశాల్లో ఈ సమస్యను లేవనెత్తినా ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించడం లేదని ఎంపీటీసీ సభ్యురాల్లు ఆంకారపు అనిత, పడిగెల మానస అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో మదన్‌మోహన్ గ్రామానికి 205 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా, అందులో 188కి బిల్లులు మంజూరు చేశామన్నారు. మిగతా వాటికి త్వరలోనే మంజూరవుతాయన్నారు. మద్యమానేరులో ముంపునకు గురవుతున్న చీర్లవంచ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అగ్రహారం పునరావాస కేంద్రానికి మార్చారని, పునరావాస కాలనీ నాయినివారిపల్లెలో కొత్త ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని ఎంపీటీసీ సభ్యులు బాబు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రేషన్ సరకులకోసం వచ్చిన లబ్ధిదారుల్లో కొందరివి వేలిముద్రలు పడకం లేదని సర్పంచులు కోరగా వేలిముద్రలు పడనివారికోసం వీఆర్వో ధ్రువీకరణతో రేషన్ సరకులు ఇస్తామని తహసీల్దార్ అంజన్న తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలపై ఉన్న డిష్‌వైర్లు(కేబుల్ వైర్లు) తొలగించాలని సెస్ అధికారులు ఆదేశాలు జారీచేశారని, వాటిని తొలగించడం వల్ల గ్రామాల్లో టీవీల ప్రసారాలు నిలిచిపోయాయని ఎంపీటీసీ సభ్యులు భాస్కర్, శ్రీనివాస్‌లు సెస్ ఛైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లారు. సమావేశంలో ఐసీడీఎస్ రీజినల్ కోఆర్డినేటర్ గుగులోతు రేణ, సెస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు పూర్మాణి మంజుల, మార్కెట్ కమిటీ అధ్యక్షులు జిందం చక్రపాణి, పీఆర్ డీఈ సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు

గిరిజన తండాల్లో దాడులు



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

వీర్నపల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకొని వీర్నపల్లి మండలంలోని పలు గిరిజన తండాల్లో ఆబ్కారీ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. పది లీటర్ల గుడుంబాను స్వాధీనపరుచుకొని 250 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలోని ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల, వేములవాడ ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది వీర్నపల్లి పరిధిలోని రాశిగుట్టతండా, భూక్య తండా, మాలోతు తండా, గోలియానాయక్ తండాలో సోదాలు నిర్వహించారు. నాటుసారా తయారు చేస్తున్న పలువురిని తహసీల్దారు విజయలలిత ఎదుట హాజరుపర్చినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు స్వప్న, భారతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వీర్నపల్లి మండలంలోని రంగంపేట, అడవిపదిర, గర్జనపల్లి, వన్‌పల్లి గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది గస్తీ తిరిగారు. నాటుసారా తయారీ, విక్రయాలపై ఆరా తీశారు. అనంతరం వీర్నపల్లి మండలం ఎల్లమ్మ ఆలయం వద్ద పెంచుతున్న గిరిక తాళ్ల మొక్కలను ఎక్సైజ్ అధికారులు పరిశీలించారు. ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో తీసుకున్న పైలట్ ప్రాజెక్టులో భాగంగా అధిక కల్లు దిగుబడినిచ్చే గిరిక తాళ్ల మొక్కలను గీత కార్మికులు కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. గిరిక తాళ్లతో గీత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఉన్నారు.

నిర్మాణాలు నాణ్యతగా చేపట్టాలి



పనులను పరిశీలిస్తున్న ఐబీ సీఈ శ్యాంసుందర్

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలకు అన్నివిధాలా ఉపయోగపడేలా నిర్మాణం సాగాలని నీటి పారుదల శాఖ సీఈ శ్యాంసుందర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గిద్దచెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పనులను శనివారం ఐబీ ఎస్ఈ వెంకటకృష్ణ, స్థానిక జడ్పీటీసీ సభ్యుడు తోట ఆగయ్యతో కలిసి పరిశీలించారు. కట్ట వెడల్పు, తూము, మత్తడి పనులను పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలిచ్చారు. నిర్మాణంలో పార్క్, బోటింగ్, లైటింగ్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను పారదర్శకంగా నిర్వహించి పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని సీఈ శ్యాంసుందర్ కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఈఈ బుచ్చిరెడ్డి, డీఈ సంతోష్, ఏఈ క్రిష్ణ కాంత్, మండల కో- ఆప్షన్ సభ్యుడు హసన్ తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: టీఎస్‌యూటీఎఫ్, బీటీఏ, టీఎస్ఎమ్ఎస్‌టీఎఫ్, బోధి ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యాన వచ్చే నెల 3న ఎల్లారెడ్డిపేట మండలంలో సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శనివారం తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 3న సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చేనెల 6న జిల్లా స్థాయి పోటీలుంటాయని తెలిపారు. పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొనేలా అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పాకాల శంకర్‌గౌడ్, మార్వాడి గంగరాజు, జక్కని నవీన్, రమేశ్, గుండమనేని మహేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సుజాతపై దాడులకు ఖండన

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: సామాజిక ఉద్యమకారిణి, రచయిత, విద్యావేత్త అయిన డా.సరేపల్లి సుజాతపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం(టీఎస్‌యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన నిరసన తెలిపే హక్కును వాడుకున్నందుకు ఆమెపై అప్రజాస్వామ్యమైన చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన ఆమె సాగించే పోరుకు సంఘీభావం తెలుపుతున్నామని పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరణ



ముస్తాబాద్‌లో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

ముస్తాబాద్, న్యూస్‌టుడే: ముస్తాబాద్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో నూతన సంవత్సర కాలమానిని శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి ముత్యాల సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్తుకు ఆటంకంగా ఉన్న సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలకిషన్, విఠల్‌నాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని శనివారం ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ, జడ్పీటీసీ సభ్యురాలు మల్లుగారి పద్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలిపారు. వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులను కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బంతిలాల్, రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

తిమ్మాపూర్(ఎల్లారెడ్డిపేట): ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌లో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అందె సుభాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసికట్టుగా ఉన్నప్పుడే గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొని మిగతా పల్లెలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కుల, మతాలకు అతీతంగా సంఘటితంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి భూక్య అమాన, వార్డుసభ్యులు, తహసీల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సాయం అందిపుచ్చుకోవాలి



విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న కలెక్టర్ డి.కృష్ణభాస్కర్

తంగళ్లపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డి.కృష్ణభాస్కర్ అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి ఆదర్శపాఠశాలలో గోరుముద్ద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యురాలు పూర్మాణి మంజుల, ఎంపీపీ జూపల్లి శ్రీలతలు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో బోధించాలని, విద్యార్థులపై అధిక ఒత్తిడి పెట్టవద్దన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతోపాటు, ఎంచుకున్న లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ రీజినల్ కోఆర్డినేటర్ రేణ, మండల విద్యాధికారి రాంచందర్‌రావు, సర్పంచి వేముల శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల

నూతన కార్యవర్గం ఎన్నిక

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండలశాఖ అధ్యక్షుడు గాడిచెర్ల రాములు ఆధ్వర్యంలో గ్రామశాఖను శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగిలాల దేవరాజుగౌడ్, ఉపాధ్యక్షుడిగా పాతూరి బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాస అంజయ్య, ప్రచార కార్యదర్శిగా చేకూటి యాదిమల్లయ్య, కార్యదర్శిగా వేముల భాగ్యలక్ష్మీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతిమ సంస్కారాలకు తప్పని అవస్థలు

శ్మశాన వాటికల నిర్మాణాల్లో కనిపించని పురోగతి

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, న్యూస్‌టుడే: మనిషి మరణిస్తే అంతిమసంస్కారాలు నిర్వహించేందుకు గ్రామాల్లో అవస్థలు తప్పడం లేదు. గ్రామాల్లో దశాబ్దాల కిందట స్థానిక సామాజిక వర్గాల వారిగా ఏర్పాటు చేసిన శ్మశాన వాటికలు తప్ప కొత్తవేవీ లేవు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధికారులు శ్మశాన వాటికలకు స్థలాలను కేటాయించడం లేదు. పంచాయతీ పాలకవర్గాలు సైతం ఈ విషయంపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయనే విమర్శలున్నాయి. శ్మశాన వాటికల నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేసినా. ..వినియోగించుకోలేని పరిస్థితి. ఈ నిర్మాణాల్లో పురోగతి కనిపించడం లేదు. స్థల సేకరణ స్థాయిలోనే అడ్డంకులెదురవుతున్నాయి.



గొల్లపల్లిలో శ్మశాన వాటికకు వెళ్లే దారి

● గతంలో ఎవరైనా చనిపోతే గ్రామ శివారులోని ఖాళీ స్థలాలు, తమ సమీప వ్యవసాయ పొలాల్లో అంత్యక్రియలు నిర్వహించేవారు. వ్యవసాయ బావుల వద్ద స్నానాలు ఆచరించి ఇళ్లకు చేరుకునే వారు. నానాటికీ జనాభా పెరిగిపోవడం...ఇళ్ల నిర్మాణాలు ఊపందుకోవడంతో ఖాళీ స్థలాలు కాస్తా కనుమరుగైపోయాయి. వ్యవసాయ పొలాల్లో సైతం అంత్యక్రియలు జరపడానికి భూమి యజమానులు ఒప్పుకోవడం లేదు. ఆప్తులు దూరమైన బాధ ఒకవైపు, సౌకర్యాల లేమి మరోవైపు.. బంధువుల సహనానికి పరీక్ష పెడుతోంది. సొంత పొలాల్లోగానీ, వాగుల్లోగానీ దహన సంస్కారాలు చేపట్టాల్సి వస్తోంది. వర్షం వస్తే పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది.

స్థలాల సేకరణే ప్రధాన సమస్య

ప్రజల వినతి మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ...ఉపాధి హామీ పథకం కింద వైకుంఠధామాల పేరుతో మౌలిక వసతులతో కూడిన శ్మశాన వాటికలను గ్రామాల్లో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనుమతులు మంజూరైన గ్రామంలో రూ.10.37 లక్షలతో శ్మశాన వాటిక నిర్మాణానికి సంబంధించిన పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకంలో భూమిని చదును చేయడం, ప్రవేశద్వార నిర్మాణం, చుట్టూ ప్రహరీలు నిర్మించడం, రెండు దహన సంస్కారాల ప్లాట్‌ఫాం(షెడ్లు) నిర్మాణాలు, స్నానాల గదులు, మూత్రశాలల, మరుగుదొడ్ల సౌకర్యం, వస్తువులను భద్రపరిచే గది, సమావేశ గదితోపాటు చుట్టూ సౌరవిద్యుత్తు దీపాల ఏర్పాటు, ముక్తిధామం ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపడతారు. పూర్తి సౌకర్యాలతో కూడిన శ్మశాన వాటిక నిర్మాణానికి స్థలాల సేకరణే ప్రధాన సమస్యగా మారింది. చాలా చోట్ల గ్రామపంచాయతీలు, అధికారులు స్థలం కేటాయింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల్లో శ్మశాన వాటికల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి డీఆర్‌డీవోకు అప్పగించాల్సి ఉంటుంది. క్షేత్ర స్థాయిలో నిర్లక్ష్యం మూలంగా పథకం నీరుగారిపోతోంది. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన శ్మశాన వాటికల నిర్మాణానికి ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు శ్మశాన వాటికల నిర్మాణంలో ప్రత్యేక చొరవ తీసుకుంటే అంతిమసంస్కారాల కష్టాలను తీర్చినవారవుతారు.



గొల్లపల్లిలో వినియోగించే స్థలం

కేవలం మూడు గ్రామాల్లో ప్రగతి

ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో 25 గ్రామాలున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 25 శ్మశాన వాటికలు మంజూరయ్యాయి. బొప్పాపూర్, గర్జనపల్లి, రాజన్నపేట గ్రామాల్లో మూడు శ్మశాన వాటికల నిర్మాణాలు మాత్రమే ప్రగతిలో ఉన్నాయి. బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట, అక్కపల్లి, వీర్నపల్లిలో సరిహద్దు(మార్కవుట్) చేశారు. బొప్పాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలాన్ని గతంలోనే శ్మశాన వాటికకు పంచాయతీ పాలకవర్గం కేటాయించగా పలువురు దాతలు స్పందించి దహన సంస్కారాల ప్లాట్‌ఫాం(షెడ్లు) నిర్మించారు. ప్రస్తుతం మంజూరైన ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన నిర్మాణాలు పూర్తికావస్తున్నాయి. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో ఎక్కడా లేని విధంగా బొప్పాపూర్‌లో అన్ని హంగులతో శ్మశాన వాటిక రూపుదిద్దుకుంటోంది. గర్జనపల్లి, రాజన్నపేట గ్రామాల్లో ఇప్పుడిప్పుడే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. మిగితా 18 గ్రామాల్లో కనీసం స్థలాలను కూడా సేకరించలేదు. వీటిలో 12 గ్రామాలకు స్థలాలు లేకపోగా మిగితావి వివాదంలో ఉన్నాయి. ఈ విషయంపై ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో స్థలాల సేకరణను వేగవంతం చేస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా శ్మశాన వాటికలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో పాలకవర్గాలు శ్మశానవాటికల నిర్మాణాల కోసం స్థలాల సేకరణకు పాటుపడాలని కోరారు.

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంభీరావుపేట మండల కేంద్రంలోని నమాజ్ చెరువు కట్టపై మినీట్యాంక్‌బండ్ పనులు జరుగుతుండగా నీటి పారుదలశాఖ సీఈ శ్యాంసుందర్ శనివారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమాజ్ చెరువు అయకట్టు కింద 377 ఎకరాలు ఉందని తెలిపారు. 4.95 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరయ్యాయని, ఆరు నెలల్లో పనులు పూర్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. రోడ్డుకు అనుకొని పూర్తిస్థాయిలో కట్టను నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ బుచ్చిబాబు, డీఈ సంతోష్, ఏఈ నాగరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ బయలు దేరుతున్న గంగపుత్రులు

ఎస్టీజాబితాలో చేర్చాలని డిమాండ్

గంభీరావుపేట, న్యూస్‌టుడే: గంగపుత్రుల హక్కుల సాధన కోసం గజ్వేల్‌లో శనివారం నిర్వహిస్తున్న గంగపుత్రుల కేకకు మండల కేంద్రంలోని గంగపుత్రులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా గంగపుత్రుల మండలశాఖ అధ్యక్షుడు కరువారి శంకర్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో గంగపుత్రులను చేర్చాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు, వాగులపై పూర్తిహక్కు మాకే ఉంటుందని తెలిపారు. బయలు దేరినవారిలో నాయకులు ధర్మపురి, రాజు, నర్సింలు, మైసయ్య, స్వామి, నర్సింలు, దేవేందర్ తదితరులున్నారు.

నైపుణ్య పత్రాల అందజేత

ముస్తాబాద్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఈ నెల 19 నుంచి ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో వివిధ రకాల అలంకార వస్తువుల తయారీపై ఉచిత శిక్షణ అందిస్తున్నారు. అందులో భాగంగా ఒక్కరోజు ముందుగా ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలకు శిక్షణ ప్రమాణ పత్రాలను సర్పంచి నల్ల నర్సయ్య, ఆర్‌ఎస్ఈటీఐ, ఎస్‌బీఐ డైరెక్టర్ దత్తాద్రి చేతుల మీదుగా శిక్షణ ప్రమాణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో పోత్గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఆర్‌ఎస్ఈటీఐ శిక్షకురాళ్లు స్వప్న, కల్యాణి, ఐకేపీ సీఏలు రాజేశ్వరి, పద్మ, లీలారాణిలు పాల్గొన్నారు.

సర్పంచికి సన్మానం

సిరిసిల్లగ్రామీణం, న్యూస్‌టుడే : తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన గ్రామ సర్పంచి మాట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధును సిరిసిల్ల మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ జూపల్లి శ్రీలత, జడ్పీటీసీ సభ్యురాలు పూర్మాణి మంజుల, ఐసీడీఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ గుగులోతు రేణలు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు ఆంకారపు రవీందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు పూసపల్లి సరస్వతి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు రాంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యం

కోళ్లమద్ది(గంభీరావుపేట) న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ గంభీరావుపేట శాఖ బ్యాంక్ మేనేజర్ షైనోద్దీన్ తెలిపారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏటీఎం కార్డుద్వారా లావాదేవీలను జరపాలని సూచించారు. మినీఏటీఎంలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి అగ్గతిరేణుక, బ్యాంక్ సిబ్బంది తదితరులున్నారు.



కేకు కోస్తున్న ప్రధానోపాధ్యాయుడు

పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలు

నాగంపేట(గంభీరావుపేట) : గంభీరావుపేట మండలం నాగంపేట ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కేకుకోసి సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గజన్‌లాల్, ఉపాధ్యాయులు మమత తదితరులు పాల్గొన్నారు.

కుల, మత బేధాలను విడనాడాలి

అడవిపదిర(వీర్నపల్లి) : సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత కాలంలో ప్రజలు కుల, మత బేధాలను విడనాడి కలిసి కట్టుగా జీవించాలని తహసీల్దారు విజయలలిత అన్నారు. వీర్నపల్లి మండలం అడవిపదిరలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అందరూ సంఘటితంగా మెదిలినప్పుడే శాంతియుత వాతావరణం నెలకొంటుందన్నారు. అంటరాని తనం నేరమని, రెండు గ్లాసుల పద్ధతికి స్వస్తిపలకాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి జాలపెల్లి సుగుణ, ఎంపీటీసీ సభ్యురాలు మణెమ్మ, డిప్యూటీ తహసీల్దారు జయంత్, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

సిరిసిల్ల(విద్యా విభాగం), న్యూస్‌టుడే: అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, అక్రమంగా వసూలు చేస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని బద్దం యెల్లారెడ్డినగర్ సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు అడ్మిషన్ సమయంలో ఉచితంగా విద్యనందిస్తామని మభ్యపెట్టి, పరీక్షల సమయంలో విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్, ప్రశాంత్, అంగూరి రంజిత్, మనోజ్, ప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ

సముద్రలింగాపూర్(గంభీరావుపేట) న్యూస్‌టుడే: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ అనుబంధ గ్రామమైన తుర్కాసిపల్లె గ్రామంలో శనివారం సర్పంచి బానోతు సరస్వతి చేతులమీదుగా చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతి ఫౌండేషన్ ఆధ్వర్యాన విద్యార్థులకు శనివారం జడ్పీటీసీ సభ్యుడు తోట ఆగయ్య బహుమతులు ప్రదానం చేశారు. భారతి ఫౌండేషన్ నేతృత్వంలో విద్యార్థులకు రంగ్‌తరంగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అందె సుభాష్, మాజీ ఎంపీపీ మోహన్, ప్రధానోపాధ్యాయుడు దేవిరెడ్డి, భారతి ఫౌండేషన్ ప్రతినిధి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహుమతులు పంపిణీ చేస్తున్న ఆగయ్య

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS

AGRIBUSINESS

శ్రీ మహాలక్ష్మి డాగ్‌ఫాం: మావద్ద అన్నిరకాల ఒరిజినల్ బ్రీడ్ కుక్కలు, పిల్లలు అమ్మ/కొనబడును. డాగ్ క్రాసింగ్, ఫుడ్ సప్లై, బోర్డింగ్ సౌకర్యం. కన్నయ్య, ఎల్లమ్మ గుడి దగ్గర, కిసాన్‌నగర్, KNR. Cell: 98854 88654, 94400 66590.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

FOR SALE

వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ సమీపం యందు మంచి రన్నింగ్‌లో ఉన్న బ్యూటీపార్లర్ with ఫర్నీచర్‌తో అమ్మబడును. సంప్ర: 99592 65523, 97019 44955.

JOBS

అపెక్స్ హాస్పిటల్, ఇ.నెం. 6-6-326, రాజా టాకీస్ ప్రక్కన, సాయినగర్, కరీంనగర్ నందు పని చేయుటకు ఫార్మాసిస్టులు (B.Pharm/M.Pharm) చేసిన వారు వెంటనే కావలెను.

KNR, WGL, Hyd. ఏరియాలలో గల ప్రముఖ కంపెనీల యందు పని చేయుటకు బ్రా.మె., RCP, ఆ. స్టాఫ్, S/G, S/W, ITI ట్రేడ్స్. రూం ఫ్రీ. వెంటనే సంప్ర: 95052 89868, 91218 34769.

ACCOUNTING

అపెక్స్ హాస్పిటల్, ఇ.నెం. 6-6-326, రాజా టాకీస్ ప్రక్కన, సాయినగర్, కరీంనగర్ నందు పని చేయుటకు అకౌంటెంట్ (Female) B.Com./ M.Com.తో ట్యాలీ సాఫ్ట్‌వేర్ వచ్చి యుండాలి. వెంటనే కావలెను.

REAL ESTATE

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. అశోక్ 95159 79010.

PLOT FOR SALE

HMDA MEDCHAL Prime Villa Plots For Sale With Bank Loan Near NH-44 & MMTS Railway Ph: 9866983900, 8712896467.

కట్టరాంపూర్ వాసుదేవ కాలనీ నందు East/South కార్నర్ ప్లాట్ 144 గజాలు. No బ్రోకర్స్. 17 Lakhs. Location: 18.4190660, 79.1193670 సంప్ర: సెల్: 94416 72500.

KNR సుభాష్‌నగర్ కైలాస పబ్బా హాస్పిటల్ ప్రక్కన మేన్ రోడ్‌కు 24 Sq. రెండు గుంటలు 16 1/2x132 ప్లాట్ అమ్మబడును. హాస్పిటల్ కట్టేవారు సంప్రదించండి. నో బ్రోకర్స్. Cont: 99082 48486.

KNR- Hyd. రోడ్‌లో జ్యోతిష్మతి, వాగేశ్వరి కాలేజీలకు, RTO ఆఫీస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు అతి సమీపంలో 5 గుం॥ (1 గుం. 3,00,000), 10 గుం. (1 గుం. 2,50,000), 15 గుం. (1 గుం. 2,00,000), 25 గుం. (1 గుం. 1,50,000) & 5 ఎ., 10 ఎ., 12 ఎకరాల వ్యవసాయ భూమి అర్జంట్‌గా అమ్మబడును. Cont: 98498 43636, 76748 81888.

COMMERCIAL SPACE FOR SALE

Building for Sale: Commercial Building Ground + 3 Floors 473 Sq. Yds. Complete Builtup area 20000 Sft. Heart of Karimnagar City. Civil Hospital Chowrasta Main Road, Karimnagar presently Running Hospital for rent 2.5 Lakh per Month. Interested Parties Contact: Cell: 99514 14512 / 91211 94009, 98486 98239.

REAL ESTATE

A-1 రియల్ ఎస్టేట్: 20 సంవత్సరములు అనుభవం కల్గిన సంస్థ. ప్లాట్లు, ఇండ్లు, అపార్ట్‌మెంట్ Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు. సెల్: 98491 12007, కరీంనగర్.

HOUSE FOR SALE

తీగలగుట్టపల్లి KCR బిల్డింగ్ రోడ్‌లో 2 1/2 గుంటలలో తూర్పు ముఖము కలిగిన G+1 గ్రౌండ్ ఫ్లోర్‌లో అతి పెద్ద 2 BHK, టబ్ బాత్‌రూం, పూజా, కిచెన్, ఫస్ట్ ఫ్లోర్‌లో 2 BHK + 2 BHK (3000 S.Ft.) 2 సం॥ క్రితము పూర్తయిన బిల్డింగ్ అమ్మబడును. ధర 75 లక్షలు. Cont: 92481 26196, 76809 67096.

విద్యారణ్యపురి రోడ్ 1, అజయ్ రెసిడెన్సీ 2 BHK ప్లాటు 1330 స్క్వేర్ ఫీట్లు with కబోర్డ్స్‌తో సహా అమ్మబడును. కరీంనగర్. కారు పార్కింగ్ సౌకర్యం కలదు. సెల్: 99494 43698.

MIG-II, MIG-I, LIG-I, హౌజింగ్ బోర్డ్ కాలనీలో ఇండ్లు మరియు కరీంనగర్ టౌన్‌లో పాత/కొత్త ఇండ్లు, బిల్డింగ్‌లు ప్లాటు అమ్మబడును/ కొనబడును. బైపాస్ రోడ్‌లో ప్లాట్లు & నుస్తులాపూర్‌లో భూములు అమ్మబడును. సంప్ర: సెల్: 98491 54907, 99491 36905.

KNR డీ-మార్ట్‌కు అతి దగ్గరలో రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK & 3 BHK ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. సంప్ర: సెల్: 83412 33428, 90102 04832.

ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. KNR అన్విత గార్డెన్, తీగలగుట్టపల్లి ప్రక్కన ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 90102 04832.

కరీంనగర్ హైవే (శామీర్‌పేట్)ని ఆనుకొని HMDA Approved Prajay Water Front-II ప్రాజెక్ట్‌లో Indp హౌస్ 2 BHK కేవలం 22.75L మాత్రమే. సంప్ర॥ 99517 27938/ 99126 80312

కే॥ 18 లక్షలకే Indp హౌజ్ HMDA అప్రూవ్డ్ లే-అవుట్ 1 లక్ష Payచేసి 85% బ్యాంక్ లోన్, వరంగల్ హైవే అవుషాపూర్, ఘట్కేసర్. స్పాట్ బుకింగ్‌పై రి॥ఫ్రీ. ✆ 7997979707.

ఇన్ఫోసిస్, **రాంపల్లి,** ఘట్‌కేసర్‌లలో అపార్ట్‌మెంట్ ధరకే ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మబడును. పరిమిత ఇళ్లు మాత్రమే కలవు. ✆ 9966330993, 9390330993.

కృష్ణనగర్ రామగుండంలో 6 రూములు (2 పోర్షన్లు) గల ఇల్లు అమ్మకానికి కలదు. అన్ని సౌకర్యములు కలవు. 198 గ॥ విస్తీర్ణం. సం॥ 8686187789, 7033656213.

LAND FOR SALE

ఫామ్ ప్లాట్లు 726 Sqds షామీర్‌పేట్, తుర్కపల్లి 0.5km కరీంనగర్ హైవే 30 ఫ్రూట్, 20 సాండిల్‌ఉడ్ మొక్కలతో గజం 2399/- రూ॥లకే. Ph: 8977332345.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

సుల్తానాబాద్ నుండి పెద్దపల్లి హైవేకు ఆనుకొని ఉన్న ఒక ఎకరం (1Acre) భూమి అమ్మబడును. పట్టా భూమి, నో బ్రోకర్స్ (85 లక్షలు) ✆ 9959259828/ 7995231994

PLOT FOR SALE

Highway Facing Commercial/ Residential Plots & Villas at Bhongiri. Near Collectorate Office. HMDA App'vd Township with Legendary Entrance, CC Roads & Underground Cabling Bank Loans ✆ 9030121310

Thumkunta HMDA Plots 10,500/- Per.Yd. Very Good Investment Booking Amount Only. 5,27,000/- Bank Loan ✆ 8555806120/ 9246373847/ 9949899006

Wanted Tuition at home for CBSE Class XI Physics Classes. Good remunaration will be given. Contact: Cell: 99514 14512/98480 14512, KNR.

యాదాద్రిలో ప్రప్రథమముగా YTDA లేఅవుట్ L.P.No. 01/2016. 90 ఎక॥ HMDA నామ్స్‌ప్రకారం డెవలప్ చేయబడి 2వ తిరుపతిగా ప్రసిద్ధి చెందుతున్నది. ✆ 7095434655.

సప్తగిరి కాలనీ టెలిఫోన్ క్వార్టర్స్ వెనకవైపున 29x60 కొలతలు గల పడమర ముఖము కలిగిన ప్లాట్లు అమ్మకమునకు కలవు. సెల్: 70326 57110.

Hyd లో హయత్‌నగర్, కుంట్లూర్, పసుమాముల, తారామతిపేట్, కోహెడ, తొర్రూర్, మునగనూర్, తుర్కయంజాల్, ఆదిబట్ల, గుర్రంగూడ, ఉప్పల్, ఘట్‌కేసర్‌ల్లో ప్లాట్లు కొన॥✆ 9346655211.

KNR రాంపూర్‌లో 2 గుం., 1 1/2 గుం., 110 చ.గ.లు, అల్కాపురి & గణేష్‌నగర్‌లో 2 గుం., అల్గునూర్‌లో 2 గుం., Hyd. మేన్ రోడ్‌కు 10 & 14 గుం., పాత బజార్‌లో ఇల్లు, అన్ని ఏరియాల్లో అపార్ట్‌మెంట్స్, ఇండ్లు అమ్మబడును. అమ్మే/కొనేవారు సంప్ర: సెల్: 94400 27340.

మంచిర్యాల పట్టణంలో శ్రీసాయి కాలనీలో (Acc) 640 చ॥గ॥ల ప్లాట్ అమ్మబడును. సంప్రదించండి, సెల్: 94407 90499.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

యాదాద్రికి అతిసమీపంలో DTCP Approved లేఅవుట్ నందు అన్ని సౌకర్యాలతో Proposed రిటైర్‌మెంట్ హోమ్స్, రిటైర్‌మెంట్ ఉద్యోగులకు సువర్ణావకాశం Ph: 6281256685/ 8464850159

KNR మల్కాపూర్ రోడ్‌కు 2nd బిట్ యూనివర్సిటీకి ఎదురుగా W/F - 20 ft. ల రోడ్ 66x66=4 గుం॥ ఖాళీ స్థలం అమ్మబడును. Cont: 81066 09830, 83176 89358.

కరీంనగర్ తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో సర్వే నెం. 120/10 లోని 3 గుంటల ప్లాటు, Plot No. 36 అమ్మబడును. సంప్ర: M.రమణ. సెల్: 99857 15357.

మంచిర్యాల జిల్లాలో 100 ఫీట్స్ రోడ్డుకు అతి సమీపంలో గీతామందిర్ ఎదురుగా దొరగారిపల్లి రోడ్డుకు East-North, East-West, West-North ప్లాట్లు అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్. సెల్: 79896 66492.

KNR to Hyd రోడ్‌లో రామకృష్ణ కాలనీ స్టేజీకి సమీపంలో మేన్ రోడ్‌కు 3వ బిట్ ఉత్తరం ఫేస్ గల 31'x61' సైజు గల ప్లాటు అర్జంటుగా అమ్మబడును. నో బ్రోకర్స్. Cell: 85004 12610.

KNR రాంనగర్ లోకాలిటీలోని మార్కండేయనగర్‌లో తూర్పు 30 ఫీట్ల రోడ్‌కు 25'x66', 16'x66' సైజు గల రెండు ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ Cell: 94405 17405.

KNR కోతిరాంపూర్ కాకతీయ ఫంక్షన్‌హాల్ దగ్గరలో 35.9'x75', 41.6'x73' తూర్పు ఫేస్ గల రెండు ప్లాట్లు అమ్మబడును. LRS, క్లియర్ టైటిల్ కలవు. Cell: 90529 68258.

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ రేకుర్తి బైపాస్ 66' రోడ్, తూర్పు ఫేసింగ్ 25'x48' సైజుతో గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 90003 54005.

ప్లాట్లు కొనబడును

హైదరాబాద్‌లో హయత్‌నగర్, కోహెడ, తొర్రూర్, బాటసింగారం, సాగర్‌పంపు, మజీద్‌పూర్, గుంతపల్లి, తుప్రాన్‌పేట్, మల్కాపూర్, జనహర్షలో ప్లాట్లు కొనబడును.

9848797945
9393523941

SHOP FOR SALE

జగిత్యాలలో న్యూబస్టాండ్ దగ్గర మారుతి సూపర్‌మార్కెట్ ప్రక్కన 2 floors షటర్ అమ్మబడును. షాపు నెం: 2-5-57 (చందన సెల్ పాయింట్). ✆ 9032336520.

LEASE/RENT

Commercial Space for Lease/ Rent at Nr. Siddarth School, Puranipet Jagityal 2600 Sft (Cellar), G+3 2850 Sft Each Newly Constructed Buldg ✆ 9440069668/ 9849619623

WANTED

MNC Require Commercial Space On Rent With Good Visibility, And Ample Parking Call: 9849217724, rakesh@earthwide.in

AGRIBUSINESS

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

AUTOMOTIVE


VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

Car for Rent: Ecosport కొత్త కారును రోజువారీగా, నెల వారీగా అద్దెకు మరియు ప్రభుత్వ ఆఫీసులకు ఎంగేజ్‌కు ఇవ్వబడును. సెల్: 99484 33373, 83280 07233.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS



BUSINESS OFFER

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

రూ. 6000/- లతో టూర్ బుక్ చేసుకుని పార్ట్/ఫుల్ టైంగా 2బుకింగ్ చేయడంద్వారా ఆదాయాన్ని, బహుమతులను, సాలరీని &ఉచిత విమాన టికెట్లను పొందండి. 9989766040

FOR SALE

Medical Equipment for sale 1) IVF Equipment Complete, 2) 6.5 A.C. Unit, 3) 50 MA X-Ray Plant with table & all Accessories for sale. As an Where in Karimnagar. Cell: 94400 62272, 94400 77955.

జమ్మికుంట పట్టణంలో మంచి రన్నింగ్‌లో ఉన్న బార్ & రెస్టారెంట్ అమ్మబడును. వివరాలకు సం॥ Cell: 62818 02282.

SOLAR PRODUCTS

సోలార్, గృహ, వాణిజ్య, వ్యవసాయ అవసరాల కొరకు Renew Eenergy Solution మీకు Solar loan ప్రభుత్వ రాయితీతో అందించబడును. సెల్: 86390 19963.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 285/- Only
Colour Rs. 335/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Karimnagar:
99590 97631
80087 09949
80087 09947

COMPUTER EDUCATION

New year 2018 Spl. ఆఫర్ PGDCA, టాలీ, డాటా ఎంట్రీ 3 కోర్సులు 995/-, any కోర్సు 395/-. ఈ ఆఫర్ 1st to 10th వరకు మాత్రమే. VLC కంప్యూటర్స్: 1. Opp: సివిల్ హాస్పిటల్ 2. Opp: శివానీ డిగ్రీ, PG కాలేజ్, MM తోట, KNR. Cell: 94949 91386.

EDUCATION

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

HEALTH CARE

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైనవారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర॥ 96660 70552, 96664 91238.

HOME NEEDS

PEST CONTROL

చెదలు, బొద్దింకలు మరియు అన్నిరకాల పెస్ట్ సర్వీస్ (వాసనరాని) కెమికల్స్ SS HICARE PEST CONTROL (I) PVT LTD (ISO Certified) ✆ 9959955554/9177567788.

INDUSTRY

MACHINERY FOR SALE

Track Chains (used) for PC 300 Tata Hitaci 330 and Tata 370 available with us in very good condition. Contact: Cell: 91546 78682.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, G.Muneendar, S/o. Venkatadri B.Sc., B.Ed., SGT, Shall hence forth be known Janagama Muneendar, S/o. Venkatadri for the purpose of correction of wrong entries occurred in School recods due to parental mistake.

PEOPLE CARE

OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

TOLET

KNR రూరల్ పోలీస్‌స్టేషన్ దగ్గరలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వెనుక గ్రానైట్, కబోర్డ్‌తో 2BHK డబుల్ బెడ్‌రూం, హాల్, కిచెన్ గల ఫ్యామిలీ పోర్షన్స్ మరియు సింగిల్ రూం అద్దెకు ఇవ్వబడును. సంప్ర. సెల్: 85009 22770.

KNR గీతాభవన్ దగ్గర న్యూలీ కన్‌స్ట్రక్షన్, బిగ్-సి షోరూం పైన ఫ్లాట్ నెం. 304, 2 BHK ఫ్యామిలీ పోర్షన్ అద్దెకివ్వబడును. ఆఫీసులకు కూడా అనువైనది. సెల్: 98486 83323, 97037 73636.

KNRలో విద్యానగర్ RTC రీజినల్ వర్క్‌షాప్, సువిద్య స్కూల్ ఓం శ్రీసాయి అపార్ట్‌మెంట్ వద్ద H.No. 10-2-877 ఫ్యామిలీ పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: Cell: 99893 82274, 94948 00046.

KNR సవరన్ స్ట్రీట్ డా॥ రమణాచారి హాస్పిటల్ ఎదురుగా అన్ని వసతులు కల్గిన 1 B.H.K. గ్రౌండ్‌ఫ్లోర్ కమర్షియల్ & రెసిడెన్సియల్‌కి కిరాయికి ఇవ్వబడును. Cont: 94405 46481, 94403 25299.

COMMERCIAL

అశోక్‌నగర్ చౌరస్తాలో NG టెంట్‌హౌజ్ ప్రక్కన కార్నర్ షట్టర్స్ (2) గోదాములతో సహా కలవి. ఏదైనా కమర్షియల్ షాప్స్ కొరకు అద్దెకివ్వబడును. సంప్ర॥ 92469 31705.

SECONDS SALE

M.S. Traders: వాడుకలో ఉన్న అన్నిరకాల వస్తువులు, హోమ్, ఆఫీస్, షాప్ ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు కొన/అమ్మబడును. Mubeen: కాశ్మీర్‌గడ్డ రైతుబజార్ దగ్గర, KNR. Cell: 98487 35985, 90325 42742.

JOBS

Fresher Vacancy B.Tech/ Diploma Immd. Req. Service & Sales for Hospital Lab Equipment Coverage T.S. Ph: 9100094445.

Wanted Teachers for Pre Primary and Primary English Medium. Akshar Concept School, Chinthakunta, KNR. Cont: 99852 02060.

Wanted Teachers to Teach High School Hindi, Social, English & Computer Primary. Salary is Negotiable, Sircilla. 97033 95488.

TCS Training & Placement Program, Eligibility Any Degree/ B.Tech (2014-17) Now in Warangal for Admission Cont: TCS- Ion Centre, GMR & GS Complex, 2nd Floor, Kishanpura, HNK. Cell: 7680949545, 8297112859.

వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి @ grow Dr.Reddy Foundation AGE: 18 - 35y, Qly: Min SSC, సికింద్రాబాద్ ✆ 9177787042/ 9000714503

మా కంపెనీలో వర్క్‌చేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ వర్కర్స్ కావలెను. గ్రామ, మండలాలలో వుండే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం: 15,000/- సంప్ర॥ 85009 90056.

లేడీస్ హాస్టల్‌లో ఉండి Job చేయుటకు లేడీస్ కావలెను. చదువు వయసు అవసరం లేదు. జీతం: 10,800/- ✆ 9154326219

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥లో పనిచేయుటకు M/F కా॥ MM, CMM, AGM, Retd, Empy(P/F). Q:10th. అర్జెంట్‌గా కావలెను. జీ॥10K+Inc.✆ 9177374695.

KNR వినాయక మార్కెట్ లక్ష్మిప్రియ టెక్స్‌టైల్స్ హోల్‌సేల్ చీరల దుకాణంలో పని చేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. Timings: 9 AM to 9 PM. జీతం: 5000/- స్వయంగా సంప్రదించండి. Cont: 88810 88888

గంగా (HP) గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు Autoతో సిలిండర్స్ సప్లైచేయుటకు డ్రైవర్స్ కావలెను. మరియు సిలిండర్స్ వేయడానికి హెల్పర్స్ కావలెను. ఆటో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Cont: 99497 33030.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 98480 69663కు కాల్ చేయండి.



EENADU THE WAY CLASSIFIEDS



ఎస్కార్ట్ పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ క్రింది మండలాల వారీగా కావలెను. (1) మానకొండూర్ (2) తిమ్మాపూర్ (3) చిగురుమామిడి (4) హుస్నాబాద్ (5) కోహెడ (6) జమ్మికుంట (7) వీణవంక ✆ 99127 76633.

ITI Freshers ఫిట్టర్స్ & ఎలక్ట్రీషియన్స్ అర్జంటుగా కావలెను. జీతం: 10,000 - 15,000/- Contact : 99499 87087/ 8466999982

కరీంనగర్ జిల్లాలోని గ్రానైట్ క్వారీలకు, హాస్పిటల్స్‌కు, సెక్యూరిటీగార్డ్‌లు కావలెను. గ్రానైట్‌లో 8500+ రూం+ ఫుడ్ ఫ్రీ. ఆధార్, ఫోటో, బ్యాంక్ ఖాతాతో కలవండి. సన్‌రైస్ హాస్పిటల్, రఘురాం. 96668 77880.

కాలేజ్‌లో ఉడవటానికి ఇద్దరు ఆడ పనివారు మరియు హాస్టల్‌లో వంటచేయుటకు ఇద్దరు ఆడవారు వెంటనే కావలెను. టైమింగ్స్: 6.30am to 6pm. సెల్: 79818 51664.

ఆదర్శ మారుతి షోరూం వారి డ్రైవింగ్ స్కూల్‌నందు కారు డ్రైవింగ్ నేర్పుటకు డ్రైవర్లు కావలెను. మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర. ✆ 88863 46633. కరీంనగర్.

కావలెను: అన్ని రకాల వాచ్‌లు రిపేరు చేయుటకు మెకానిక్స్ కావలెను మరియు సేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. కరీంనగర్ వాచ్ సెంటర్. Cont: 98496 70739.

SKR కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌లో పని చేయుటకు ఆటోక్యాడ్ కంప్యూటర్ B.Tech./Diploma అనుభవం గల Female కావలెను. మణిదీప కాంప్లెక్స్, షాప్ నెం. 208, కోర్టు ఎదురుగా, కరీంనగర్. Cell: 99481 68629.

ప్రగతి Two వీలర్ పార్కింగ్‌లో పనిచేయుటకు workers కావలెను. వరంగల్ ప్లాట్‌ఫాం ఎదురుగా, కరీంనగర్ బస్‌స్టేషన్. Cont: 93924 55433.

KNR జ్యోతినగర్‌లో ప్రముఖ క్లినిక్‌లో పనిచేయుటకు అనుభవం గల ANM & GNM లేడీ నర్సులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Cont: 97036 66808.

KNR ప్రముఖ మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు Boys కావలెను. అనుభవం ఉన్నా, లేకున్న వారు సంప్రదించగలరు. బోయవాడ, భగత్‌సింగ్ స్టాచ్యూ, డీసెంట్ మెడికల్ ఏజెన్సీస్. Cont: 86866 54134.

ముసలి బామ్మలకు సేవ చేయుటకు ఆయాలు (స్త్రీలు) కావలెను. జీతం: నెలకు 10,000/- + భోజనం+ వసతి. సాయిబాబా వృద్ధాశ్రమం సికింద్రాబాద్- 09. ✆ 9505512220/ 9247593725

వాటర్ సర్వీసింగ్ సెంటర్ వేములవాడ లోకల్‌లో ఉండి పని చేయుటకు 1 సం॥ అనుభవం ఉన్న అబ్బాయి కావలెను. సాలరీ: 8,000/- . Contact: 90103 20308.

ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని చేస్తూ 3 1/2 సం॥ల పాపను చూసుకొనుటకు ఆడ పనిమనిషి (ఆయా) కావలెను. 18-45 సం॥. భోజనం, వసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం. సెల్: 97017 48879.

KNR లోని ప్రముఖ కోచింగ్ సెంటర్‌కు డిగ్రీ కల్గి అడ్మినిస్ట్రేషన్ అనుభవం కల్గిన మేనేజర్ కావలెను. జగిత్యాల & వేములవాడ బ్రాంచీలకు కో-ఆర్డినేటర్ కావలెను. సంప్ర॥ Cell: 96403 55601.

మెడికల్ ఏజన్సీలో పనిచేయుటకు వర్కర్లు (లేడీస్/జెంట్స్) కావలెను. ఆకర్షనీయమైన సాలరీ ఇవ్వబడును. సంప్ర. బోయవాడ, కరీంనగర్. Cell: 98494 84362.

సెక్యూరిటీ గార్డ్స్ హాస్పిటల్, షాపింగ్‌మాల్, గ్రానైట్స్, కాలేజీల వద్ద కరీంనగర్, హైదరాబాద్‌లో పని చేయుటకు కావలెను. హిమబిందు సెక్యూరిటీ సర్వీస్. సెల్: 93908 49903.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

DRIVERS

టాటాఏస్ డ్రైవర్ & హెల్పర్స్, బ్యాడ్జినెంబరు, 2-4సం॥ అనుభవం కల్గినవారు, ఫ్లెక్సీబోర్డ్ కంపెనీకై కా॥ జీతం: 9వేలు ఆపైన. బ్యాచ్‌లర్స్‌కి ఉచిత భోజనం+ వసతి కలదు. Hyd.✆ 9246299844.

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

మా హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, ఆయాలు కావలెను. పూర్ణలక్ష్మి న్యూరో సెంటర్ కోర్టుచౌరస్తా, కరీంనగర్. Cell: 98492 09020.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాధ్యులను ఎట్టి పరిస్థితుల్లో వదలం: ఎస్పీ

మల్లాపూర్: మల్లాపూర్ ఘటనకు సంబంధించిన బాధ్యులను ఎట్టిపరిస్థితుల్లో వదలమని, త్వరలోనే పట్టుకొని శిక్షిస్తామని జగిత్యాల ఎస్పీ అనంతశర్మ తెలిపారు. మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని, మల్లాపూర్‌లో అందరూ సంయమనం పాటించాలన్నారు. గత 15 రోజులుగా మల్లాపూర్‌లో చోటుచేసుకుంటున్న పశువుల పాకలను తగులబెట్టిన సంఘటనలతో పాటు మత గ్రంథాల దహనం ఘటనకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయాలు, మజీదులు, చర్చిల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పల్లెవాసులు గస్తీ బృందాలను ఏర్పాటు చేసుకొని గస్తీ తిరగాలన్నారు. అడిషనల్ ఎస్పీ మురళీధర్, డీఎస్పీలు మల్లారెడ్డి, భద్రయ్య, నలుగురు సీఐలు, 12 మంది ఎస్సైలతో పాటు ప్రత్యేక పోలీస్ బలగాలతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బందోబస్తును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వివరించారు.


మెట్‌పల్లిలో మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

పుస్తకాల దహనంపై నిరసన

మెట్‌పల్లి : మల్లాపూర్‌లోని ఓ ప్రార్థన మందిరంలో శుక్రవారం రాత్రి దుండగులు మత పుస్తకాల దహనం చేసిన నేపథ్యంలో శనివారం మెట్‌పల్లిలో ఆందోళన చేపట్టారు. పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ వంతెనపైకి చేరుకొని జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దుండగులను అరెస్టు చేయాలంటూ నినదించారు. ఆందోళన వల్ల రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్, జగిత్యాల ఎస్‌బీ సీఐ రాజశేఖర్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించడానికి ప్రయత్నించారు. వారు ససేమిరా అనడంతో మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్‌అలీ, కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి వచ్చి వారికి నచ్చజెప్పారు. నిందితులను అరెస్టు చేయాలంటూ వినతిపత్రం అందించారు.

హత్యాయత్నం కేసులో నాలుగు నెలల శిక్ష

మంథని, న్యూస్‌టుడే: భూ వివాదం నేపథ్యంలో హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి ఆరు నెలల శిక్ష విధిస్తూ మంథని సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జయరాజ్ శనివారం తీర్పు చెప్పారు. మహాముత్తారం మండలం యామన్‌పల్లికి చెందిన కొండగొర్ల రాజబాబు, ప్రకాశ్‌ల మధ్య భూ వివాదం ఉంది. 2014 జూన్‌లో కాటారం మండలకేంద్రంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ప్రకాశ్‌పై రాజబాబు కత్తితో దాడికి చేశాడు. ఈ కేసు పూర్వ పరాలను విచారించిన న్యాయమూర్తి నిందితుడు రాజబాబుకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఓ మహిళపై అత్యాచార యత్నం కేసులో మహాముత్తారం మండలం మహబూబ్‌పల్లికి చెందిన రత్నం రవీందర్‌కు ఆరు నెలలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జయరాజ్ తీర్పు చెప్పారు.

విహార యాత్రలో విషాదం

ఇన్నోవా వాహనంపై బోల్తాపడిన పారిశుద్ధ్య లారీ ● నలుగురికి తీవ్ర గాయాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా అందాలు.. ఇక్కడ జరిగే ఉత్సవాలు చూడటానికి వచ్చిన ఓ కుటుంబం అనుకోని సంఘటనతో ఆసుపత్రి పాలైంది. అయితే అందరూ గాయాలతో బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన రాచకొండ ఆదిబాబు శరత్‌రావు సికింద్రాబాద్‌లో స్థిరపడ్డారు. విశాఖ ఉత్సవ్, నగరంలోని పర్యాటక ప్రాంతాలు చూసేందుకు ఆయన తన భార్య వీణ, కుమార్తె భవజ్ఞ, వ్యక్తిగత సహాయకుడు చరణ్‌తో కలసి గురువారం విశాఖ వచ్చారు. నగరంలోని ప్రముఖ నక్షత్రాల హోటల్‌లో బస చేశారు. శుక్రవారం అరకు, నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలు, విశాఖ ఉత్సవ్ వేడుకలను తిలకించారు. శనివారం ఉదయం సింహాచలం అప్పన్నను దర్శించుకుని, హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోవాల్సి ఉంది. శనివారం ఉదయం హోటల్ నుంచి తమ ఇన్నోవా వాహనంలో విశాఖ హనుమంతువాక మీదుగా సింహాచలం బయలు దేరారు. చినగదిలి నార్త్ షిర్డీసాయిబాబా ఆలయం కూడలి వద్దకు వచ్చేసరికి పక్క రోడ్డులో ఎదురుగా వేగంగా వస్తున్న పారిశుద్ధ్య లారీ అదుపు తప్పి అక్కడున్న సిగ్నల్ స్తంభాన్ని ఢీకొని వీరు వెళ్తున్న ఇన్నోవాపై తిరగబడింది. ఇన్నోవా నుజ్జయ్యింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. డ్రయివింగ్ చేస్తున్న చరణ్ సీటులోనే ఇరుక్కున్నాడు. మిగిలిన ముగ్గురిని సమీపంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. స్థానికులు సమీపంలో ఉన్న ఓ పొక్లెయిన్‌ను సహాయంతో లారీని తప్పించడంతో చరణ్‌ను బయటకు తీశారు. అయితే అతనికి కాలు విరిగిపోయింది. తలకు గాయం కావడంతో 14 కుట్లు వేశారు. శరత్‌రావుకు నుదిటిపై గాయమైంది. ఆయన భార్య వీణకు చేయి విరిగిపోయింది. కుమార్తె భవజ్ఞకు దవడ విరిగిపోయింది. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్.ఐ. అప్పారావు దర్యాప్తు చేస్తున్నారు.


నుజ్జయిన కారు


చికిత్స పొందుతున్న వీణ, భవజ్ఞ


పెగడపల్లిలో పోలీసులు పట్టుకున్న రాయితీ గొర్రెలు

అక్రమంగా తరలిస్తున్న 230 రాయితీ గొర్రెల పట్టివేత

పెగడపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేసిన 230 రాయితీ గొర్రెలను పెగడపల్లి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన నాలుగు వ్యాన్లను పెగడపల్లి పోలీసులు శనివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్ఐ జీవన్ కథనం ప్రకారం పెగడపల్లి నుంచి రాయితీ గొర్రెలను రవాణా చేస్తున్నారని అందిన సమాచారం ఆధారంగా సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా బత్తెనాత్ రాజు అనే వ్యక్తి ఇంటి వద్ద నాలుగు వాహనాలను గుర్తించామన్నారు. వ్యాన్లను తనిఖీ చేయగా అందులో ప్రభుత్వం అందజేసిన 230 గొర్రెలు రవాణాకు సిద్ధంగా ఉన్నాయి. గొర్రెలతో పాటు వ్యాన్లను స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించారు. తమకు లభించిన ఆధారాల ప్రకారం గొర్రెలు గుంటూరు జిల్లాకు వెళుతున్నట్లు తెలిసిందని, వ్యాన్ డ్రైవర్లు, ప్రధాన నిందితుడు రాజు, ఇతరులు పారిపోయారని, విచారణ జరుపుతున్నామని ఎస్ఐ చెప్పారు.

వివాహితపై అత్యాచారయత్నం

పాతర్లపల్లి(జమ్మికుంట గ్రామీణం): ఇల్లందకుంట మండలం పాతర్లపల్లికి చెందిన వివాహితపై అదే గ్రామానికి చెందిన కొడారి దేవేందర్ అనే యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఇల్లందకుంట ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని పాతర్లపల్లికి చెందిన వివాహిత శుక్రవారం సాయంత్రం ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన దేవేందర్ అత్యాచారయత్నానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఉమ్మడి జిల్లాలో 26 మంది ఎస్సైలకు పదోన్నతులు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న 26 మందికి సీఐలుగా పదోన్నతి కల్పిస్తూ నార్త్‌జోన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీలో పనిచేస్తున్న ఎస్.రాజేష్‌ను కరీంనగర్ కమిషనరేట్ పోలీసు శిక్షకేంద్రం, ఇంటలిజెన్స్‌లో పనిచేస్తున్న కె.జయేష్‌రెడ్డిని సిరిసిల్ల స్పెషల్ బ్రాంచ్‌కు, రైల్వేలో పనిచేస్తున్న ఆర్.బన్సీలాల్‌ను సిరిసిల్ల సీసీఎస్‌కు, రైల్వేలో పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్‌ను రామగుండం స్పెషల్ బ్రాంచ్‌కు, రామగుండంలో పనిచేస్తున్న జి.రమేష్‌బాబును రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ రెండో సీఐగా, కరీంనగర్‌లో పనిచేస్తున్న బి.రాజేందర్‌ను సీసీఎస్ రామగుండంకు, రామగుండంలో పనిచేస్తున్న బి.స్వామిని రామగుండం ట్రాఫిక్‌కు, కరీంనగర్‌లో పనిచేస్తున్న ఎర్రల కిరణ్‌ను పోలీస్ కంట్రోల్ రూం కరీంనగర్‌కు, కరీంనగర్ కమిషనరేట్ శంకరపట్నం ఎస్సై ఎల్.శ్రీనును ఇంటలిజెన్స్‌కు, కరీంనగర్ కమిషనరేట్ గ్రామీణ ఠాణాలో పనిచేస్తున్న తిరుమల్‌ను అనిశాకు, రామగుండంలో పనిచేస్తున్న బి.సంజీవ్‌ను అనిశాకు, రామగుండంలో పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌రావును రామగుండం సీసీఎస్ రెండో సీఐగా, రామగుండంలో పనిచేస్తున్న జి.సతీష్‌ను మంచిర్యాల ట్రాఫిక్‌కు, కరీంనగర్ పనిచేస్తున్న బి.సతీష్‌కుమార్‌ను కరీంనగర్ స్పెషల్ బ్రాంచ్‌కు, కరీంనగర్ కమిషనరేట్ గన్నేరువరం ఎస్సైగా పనిచేస్తున్న బి.కేటేశ్వర్‌ను అప్‌గ్రేడ్‌చేసిన మానకొండూర్ పోలీస్‌స్టేషన్‌కు, కరీంనగర్‌లో పనిచేస్తున్న ఎం.రాజ్‌కుమార్‌ను ఇంటలిజెన్స్‌కు, కరీంనగర్‌లో పనిచేస్నుత్న బి.శ్రీధర్‌ను రామగుండం పోలీస్ కంట్రోల్ రూంకు, నిర్మల్‌లో పనిచేస్తున్న ఎన్.శ్రీనివాస్‌ను రామగుండం సైబర్ క్రైంకు, ఆదిలాబాద్‌లో పనిచేస్తున్న నర్సింగోజు శ్రీనివాస్‌ను గోదావరిఖని రెండో ఠాణా రెండో సీఐగా, రామగుండంలో పనిచేస్తున్న ఎ.మహేందర్‌ను గోదావరిఖని ఒకటో ఠాణా రెండో సీఐగా, రామగుండంలో పనిచేస్తున్న డీసీఆర్‌బీ, ఆసిఫాబాద్‌కు, కరీంనగర్‌లో పనిచేస్తున్న సరిలాల్‌ను రామగుండం టాస్క్‌ఫోర్స్ రెండో సీఐగా, కరీంనగర్ కమిషనరేట్ మానకొండూర్ ఎస్సై ఎ.ఇంద్రసేనను కరీంనగర్ స్పెషల్ బ్రాంచ్‌కు, రామగుండంలో పనిచేస్తున్న ఎ.ప్రదీప్‌కుమార్‌ను ఆదిలాబాద్ గ్రామీణ ఠాణాకు, కరీంనగర్ కమిషనరేట్ వీణవంక ఎస్సై పి.దామోదర్‌రెడ్డిని కరీంనగర్ స్పెషల్ బ్రాంచ్‌కు, సిరిసిల్లలో పనిచేస్తున్న టి.కిరణ్‌ను రామగుండం లీగల్‌సెల్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

పాటే ప్రాణం!

పాటే తనకు ప్రాణపదంగా మార్చుకుంది. ఆమె గాన మధురం.. పాటలు పాడటమంటే చాలా ఇష్టం. ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు సంగీతంలో శిక్షణ తీసుకునేందుకు ప్రోత్సహించారు. లలిత, కర్ణాటక సంగీతంలో చక్కటి శిక్షణ తీసుకుంటుంది. పలు వేదికలపై సినీ గాయకులచే ప్రదర్శనలు ఇస్తుంది. ఒకటి, రెండు కాదు... ఇప్పటికీ 600కిపైగా ప్రదర్శనలు ఇచ్చింది. చక్కటి గానం చేస్తూ రికార్డులను తన సొంత చేసుకుంటున్న గాయనిపై ప్రత్యేక కథనం.

- సంగీతంలో రాణిస్తున్న ప్రీతి
- రికార్డులను కైవసం చేసుకుంటున్న వైనం



హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే

హుజూరాబాద్‌కు చెందిన గాజుల ప్రీతి గాయనిగా రాణిస్తుంది. తల్లిదండ్రులు గాజుల భూలక్ష్మి-చారుదత్తు. తండ్రి పంచాయతీ కార్యదర్శి. ప్రీతి హుజూరాబాద్‌లోని ఓ ప్రయివేటు డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. చదువుకునే సమయంలోనే హన్మకొండలోని సంకర్తీన మ్యూజిక్ అకాడమీలో ఉమ్మడి లక్ష్మణాచారి దగ్గర సంగీతంపై శిక్షణ తీసుకుంది. శిక్షకులు చెప్పిన అంశాలను ఖాళీగా ఉన్న సమయంలో ఇంట్లో సంగీత సాధన చేస్తుంది. డిగ్రీ చదువుకునే సమయంలో పలు సంగీత కచేరీలలో పాల్గొంది. గాయకురాలిగా తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ఓవైపు చదువులో రాణిస్తూ సంగీత శిక్షణపై దృష్టి సారించింది. వేదికలపైనే కాకుండా పలు టెలివిజన్ ఛానళ్లలోని కార్యక్రమాలలో సైతం పాల్గొంది. తన ప్రతిభను ప్రదర్శించింది. ప్రముఖులచే ప్రశంసలు అందుకోవడమే కాకుండా, బంగారు, వెండి పతకాలను దక్కించుకుంది. ప్రస్తుతం గోగుల ప్రసాద్, చిలువేరు శ్రీకాంత్‌ల ప్రోత్సాహంతో స్టేజి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ఇవీ ప్రదర్శనలు

- తితిదే, సిలికానాంధ్ర సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన అఖండ సహస్ర గళార్చన కార్యక్రమంలో పాల్గొంది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరును నమోదు చేసుకుంది. సిలికానాంధ్ర ప్రతినిధులచే ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంది.
- భారత్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పండగల పాటల కార్యక్రమంలో పాల్గొంది. రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 312 మంది గాయకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ వరల్డ్ రికార్డు నుంచి ధ్రువీకరణ పత్రాన్ని కైవసం చేసుకుంది.
- అన్నమయ్య కీర్తనల కార్యక్రమంలో పాల్గొంది. తెలుగు వరల్డ్ రికార్డును సాధించింది. సినీ సంగీత దర్శకులు ఆర్.పి.పట్నాయక్, గాయకురాలు డాక్టర్ శోభారాజ్ చేతుల మీదుగా తెలుగు వరల్డ్ రికార్డును అందుకుంది.
- ప్రభుత్వం నిర్వహించిన భక్తరామదాసు జయంత్యుత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన అంతారామమయం కార్యక్రమంలో పాల్గొంది. తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. రామదాసు గోష్ఠిగానం ఆలపించి నిర్వాహకుల నుంచి మన్ననలను పొందింది.
- తితిదే, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలలో పలు ప్రత్యేక దినోత్సవాలను పురస్కరించుకొని కచేరీలు నిర్వహించింది.
- ప్రముఖ సినీ గాయకులచే పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది.



నటి స్వప్న చేతుల మీదుగా భారత్ వరల్డ్ రికార్డును అందుకుంటున్న ప్రీతి



గాయని శోభారాజ్‌తో....

గాయనిగా రాణించడమే లక్ష్యం
గాజుల ప్రీతి, గాయకురాలు

పాటలు పాడటమంటే చాలా ఇష్టం. చిన్నప్పటి చదువుకునే సమయంలో ప్రతి పాటల పోటీల్లో పాల్గొన్నా. సంగీతం నేర్చుకుంటున్నా. ఇప్పటివరకు చాలా వేదికలపై ప్రదర్శనలు ఇచ్చా. రికార్డులను దక్కించుకున్నా. సినీ గాయకులతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొన్నా. గాయకురాలిగా రాణించటమే లక్ష్యంగా పెట్టుకున్నా. ఇందుకు ప్రతినిత్యం సాధన చేస్తున్నా. మా తల్లిదండ్రులు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు.



కబడ్డీలో మెలకువలు నేర్పుతున్న సంపత్‌రావు

- జాతీయస్థాయిలో ఆడిన 40 మంది క్రీడాకారులు
- రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న మరో వంద మంది
- కబడ్డీలో అత్యుత్తమ క్రీడా శిక్షణ ఇస్తున్న సంపత్‌రావు

ఆయన శిక్షణ అదుర్స్

గ్రామీణ క్రీడా అయిన కబడ్డీలో పట్టు సాధించి క్రీడా వృత్తిని ఎన్నుకోవడంతో పాటు అనేక మంది యువకులను మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేశారు. ఆయన శిక్షణలో అనేక మంది యువ క్రీడాకారులు, క్రీడాకారిణులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో తమ సత్తా చాటారు. ఇప్పటికి అనేక మందిని మంచి క్రీడాకారులుగా తీర్చిద్దిడంలో ఆయన చూపుతున్న చొరవ ఇతర వ్యాయామ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయనే వేములవాడ మండలంలోని నూకలమర్రికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు సీహెచ్.సంపత్‌రావు. ఆయనపై 'న్యూస్‌టుడే' కథనం.

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే

వేములవాడ మండలంలోని నూకలమర్రికి చెందిన సీహెచ్.సంపత్‌రావు చిన్నప్పటి నుంచే కబడ్డీ క్రీడపై ఆసక్తి ఉండేది. దీంతో పాఠశాల స్థాయి నుంచే కబడ్డీలో మంచి ప్రతిభను చాటారు. అంచలంచెలుగా క్రీడా నైపుణ్యంతో జాతీయ స్థాయి పోటీలలో రాణించారు. ఇంటర్, డిగ్రీ వరకు కరీంనగర్‌లో పూర్తి చేసి నెల్లూరులో వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణ పొందారు. 2002లో ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికై గన్నేరువరంలో మొదటి పోస్టింగ్ పొందారు. ఆ తర్వాత ఎల్లందుల, కమాన్‌పూర్‌లలో పని చేశారు. గత ఏడాది బోయినపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చి పిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు పదేళ్ల పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి కబడ్డీ క్రీడా పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించారు. సంపత్‌రావు స్వగ్రామమైన నూకలమర్రితో పాటు ఆయన పని చేసిన పాఠశాలల్లోని విద్యార్థినీ, విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. అత్యుత్తమమైన శిక్షణతో ఆయన పని చేసిన పాఠశాలల్లోని గ్రామాలల్లో దాదాపు 40 మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కాగా, దాదాపు 100 మంది వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం విశేషం. ఇప్పటికి అనేక మంది కబడ్డీ క్రీడాకారులు ఆయన శిక్షణలో రాటుదేలుతున్నారు.

ఆయన శిక్షణతోనే రాణించాను
గుగులోత్ తిరుపతి, జాతీయస్థాయి క్రీడాకారుడు



కబడ్డీని పాఠశాల స్థాయి నుంచే నేర్చుకున్నాను. మా గ్రామంలో కబడ్డీ ఆటకు వ్యాయామ ఉపాధ్యాయుడు సంపత్‌రావు చాలా ప్రోత్సహించారు. ఆయన శిక్షణలోనే కబడ్డీలో అనేక మెలకువలు నేర్చుకొని ఆటపై పట్టు సాధించాను. గత పదేళ్లుగా అనేక సార్లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై ఇతర రాష్ట్రాల్లో జరిగే పోటీలలో పాల్గొన్నాను.

జాతీయ స్థాయి పోటీలలో ఆడాను
సోమినేని బాలు, జాతీయ స్థాయి క్రీడాకారుడు



నూకలమర్రిలోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం సంపత్‌రావు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. అనేక మంది ప్రతిభ గల కబడ్డీ క్రీడాకారులు తయారయ్యారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లడానికి క్రీడాకారులకు సాయం చేశారు. ఆయన చొరవతోనే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది.

మెలకువలు నేర్చుకున్నాను
గంగుల అనూష, జాతీయస్థాయి కబడ్డీ క్రీడాకారిణి



వ్యాయామ ఉపాధ్యాయుడు సంపత్‌రావు శిక్షణ నాకు ఎంతో ఉపయోగపడింది. ఆయన శిక్షణలో అనేక మెలకువలు నేర్చుకున్నాను. రెండు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ జూనియర్ పోటీలలో పాల్గొన్నాను. కరీంనగర్‌లో బీపెడ్ చేసేందుకు ఆయన ప్రోత్సహించారు. ఇటీవల కబడ్డీ రాష్ట్ర మహిళా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం జరిగింది.

మనటీవీలో మన విద్యార్థిని పాఠం

- డిగ్రీ అమ్మాయికి అరుదైన అవకాశం
- బుల్లితెరపై మూలకణాల పాఠం ప్రసారం

తరగతి గదిలో అధ్యాపకులు బోధించే పాఠాలను అవగతం చేసుకోవడమే కాదు...రెండు రోజులు చెప్పే పాఠాన్ని 45 నిమిషాల వ్యవధిలోనే డిగ్రీ విద్యార్థిని బోధించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా, సాంతికేతను జోడించి, బోధన చేయటం చేసింది. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు వీక్షించటం విశేషం. పాఠం చెప్పటమే కాదు, పాఠ్యాంశంలో విద్యార్థులకు ఏర్పడిన సందేహాలను నివృత్తి చేసి ఔరా అనిపించింది. సాధారణంగా అధ్యాపకులు మన టీవీ ద్వారా పాఠ్యాంశాలను బోధిస్తుంటారు. అయితే దృశ్య, శ్రవణ విద్యా విధానంతో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని అంబాల శిరీష జంతుశాస్త్రం పాఠాన్ని బోధించి తన ప్రత్యేకతను చాటుకుంది. ఈనేపథ్యంలో సదరు విద్యార్థినిపై ప్రత్యేక కథనం.

జమ్మికుంట, న్యూస్‌టుడే

జమ్మికుంట మండలం మడిపల్లికి చెందిన అంబాల శిరీష స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ (బీజడ్సీ) తృతీయ సంవత్సరం చదువుతుంది. తలిదండ్రులు పోచయ్య, శోభారాణిలు వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసింది. ఇంటర్ జమ్మికుంటలోని ప్రయివేట్ కళాశాలలో చేయగా, డిగ్రీ స్థానిక ప్రభుత్వ కళాశాలలో చదువుతోంది. మన టీవీలో ప్రసారం చేసే పాఠాలను వీక్షించి అవగాహన చేసుకుంది. దీనికి తోడూ కళాశాలలో తమకు బోధించే నలుగురు అధ్యాపకులు బోధించిన పలు పాఠాలను వీక్షించి అవగాహన చేసుకుంది. తాను మన టీవీ ద్వారా పాఠం చెప్పాలని అనుకుంది. దీనికి కళాశాలకు చెందిన జంతుశాస్త్ర అధ్యాపకుడు కె.రామారావు ప్రోత్సహించారు. మన టీవీలో పాఠం చెప్పేందుకు నిర్వాహకులను సంప్రదించారు. విద్యార్థిని బోధించిన పాఠాన్ని రికార్డింగ్ చేసి సీడీని మన టీవీకి పంపారు. పాఠం చెప్పేందుకు అనుమతి వచ్చింది. దీంతో మన టీవీలో పాఠం బోధించడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అడిగి సందేహాను నివృత్తి చేసి ఔరా అనిపించింది. జిల్లా నుంచి తొలిసారి అవకాశం రావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేస్తుంది.



మన టీవీలో శిరీష పాఠం ప్రసారమవుతున్న దృశ్యం



శిరీష బోధిస్తున్న పాఠాన్ని టీవీలో వీక్షిస్తున్న విద్యార్థినులు

బోధన ఇలా...

గత నెల 1న స్థానిక ప్రభుత్వ కళాశాలకు చెందిన శిరీష జంతుశాస్త్రంలోని మూల కణాలు-సాంకేతిక అంశంపై మన టీవీ ద్వారా బోధించిన పాఠం ప్రత్యక్ష ప్రసారమైంది. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులు వీక్షించటంతో పాటు పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలను నివృత్తి చేసుకున్నారు. హిమోటోపాయిటిక్ మూల కణాలను వేరు చేసి, ప్రయోగశాలల్లో ప్రత్యేక పద్ధతులతో ఉత్పత్తి చేస్తారని, కణాల నుంచి కాలేయం, గుండె, మూత్రపిండాలు, ఊపరితిత్తుల అభివృద్ధితో పాటు, కీళ్ల నొప్పులు, మధుమేహం, తదితర వ్యాధుల నివారణకు ఉపయోగపడే అంశాలను వివరించింది. కళాశాలలోని జంతుశాస్త్ర అధ్యాపకుడు రామారావు సహకారంతో తాను బోధించిన ఐదు నిమిసాల సీడీని మన టీవీకి పంపించారు. దీంతో టీవీలో ప్రత్యక్ష ప్రసారంలో బోధించేందుకు ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని స్టూడియోలోనే మొదట బోధన తీరును పరిశీలించి తరవాత అవకాశం కల్పించినట్లు విద్యార్థిని తెల్పింది. తాను చేసిన బోధన ప్రసారాన్ని తోటి కళాశాలలో విద్యార్థులు సైతం వీక్షించారు. సహచర విద్యార్థులతో పాటు ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

జల కళ... నెరవేరిన రైతుల కల

చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో పుష్కలంగా నీరు ✷ పంటల సాగుపై అన్నదాత ధీమా

వీణవంక, జమ్మికుంట గ్రామీణం, న్యూస్‌టుడే

వర్షపు నీరు వృథా పోతోంది. నీటికి నిలకడ నేర్పి భూగర్భ జలాలు పెంచడం ద్వారా సమీప గ్రామాల రైతులకు సాగు, తాగునీరు అందించాలని భావించారు. వ్యవసాయ రంగంపై ఎక్కువగా ఆధారపడిన రైతులకు మేలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలకు భారీగా నిధులు విడుదల చేసింది. వీటితో వాగులపై చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. దీంతో నీరు నిల్వ ఉంది. భూగర్భ జలాలు కూడా పెరిగాయి. మండు వేసవిలోనూ సాగు, తాగునీటికి ఇబ్బందులు అనేవి ఉండవు. అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న కష్టాలు తీరడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వీణవంక మండలం కల్వల వాగు సుమారు పది గ్రామాలకు ఆనుకుని పారుతూ జమ్మికుంట మండలంలోని మానేరు వాగులో కలుస్తుంది. ఈ వాగు ద్వారా వీణవంక, కల్వల, బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు తాగునీటి సరఫరా చేసే బావులు ఈ వాగులో ఉన్నాయి. వీటి ద్వారా తాగునీటి సరఫరా అవుతుంది. అంతేగాక ఆయా గ్రామాల ప్రజలకు వాగుపై ఆధారపడి రైతులు వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు నీరు భారీగా వెళ్తుంది. ఖరీఫ్‌లో తాగు, సాగునీటికి ఎలాంటి ఇక్కట్లు ఉండవు. రబీ వచ్చిందంటే చాలు వాగు ఎండిపోతుంది. దీంతో తాగు, సాగునీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొనడం సర్వసాధారణంగా మారింది. రబీలో రైతులు పంట సాగు చేయడానికి వీలు పడేదికాదు. వేలాది ఎకరాల భూములు బీళ్లుగా ఉండేవి. అలాగే మానేరు వాగు ద్వారా మామిడాలపల్లి, చల్లూరు, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక, శ్రీరాములపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా పారుతూ జమ్మికుంట మండలం వైపు వెళ్తుంది. వీరికి రబీలో తాగు, సాగునీటి కష్టాలు మామూలే. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు మంత్రి ఈటల రాజేందర్ వీణవంక వద్ద వాగుపై వీణవంక, లస్మక్కపల్లి, రామకృష్ణాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల వద్ద నాలుగు చెక్‌డ్యామ్‌ల నిర్మించాలని నిర్ణయించారు. అలాగే కోర్కల్ వద్ద మానేరుపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి కలిపి మొత్తం ఐదు చెక్‌డ్యామ్‌లకు సుమారు రూ.20 కోట్లు మంజూరు చేశారు. వీణవంక, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి మూడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాల పనులు పూర్తయ్యాయి. జనవరి 3న మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. పోతిరెడ్డిపల్లి, కోర్కల్ చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం అయ్యాయి. చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలతో నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికీ రెండు పంటలకు ఎలాంటి ఢోకా ఉండదని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వీణవంక చెక్‌డ్యామ్‌లో నిల్వ ఉన్న నీరు



చెక్‌డ్యామ్ ద్వారా మోటారుతో నీటి సరఫరా చేసుకుంటున్న రైతులు

మా కష్టాలు తీరాయి: యార సమ్మయ్య



మా గ్రామం వాగు పక్కనే ఉంది. సాగు, తాగు నీటికి తీవ్ర ఇక్కట్లు పడ్డాం. వర్షపు నీరు వృథాగా పోయేది. దీంతో సాగు, తాగునీటికి తీవ్ర ఇక్కట్లు పడేవారం. ప్రస్తుతం చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తి కావడంతో నీరు నిల్వ ఉంటుంది. పంట సాగుకు నీరు ఉపయోగపడటమేగాక, గ్రామానికి తాగునీరు సరిపడక పుష్కలంగా అందుతుంది. గతంలో వాగులో బావి తవ్వి పంట సాగు చేసేవారం. ఖరీఫ్‌లో పంట సాగు అయినా రబీలో నీరు లేక నానా ఇబ్బందులు ఎదురయ్యేవి. పంట వేసినా ఎండిపోయేది. ప్రస్తుతం చెక్‌డ్యాం నిర్మాణంతో నీరు నిల్వ ఉంది. రెండు పంటలకు పూర్తి స్థాయిలో నీరు పుష్కలంగా అందుతుంది. చాలా సంతోషంగా ఉంది.

రైతులకు ఎంతో ఉపయోగం
- అప్పని అయిలయ్య, రైతు



గతంలో వర్షపు నీరు వృథాగా పోవడంతో ఒక పంట వరి సాగు అయ్యేది. రబీలో పంట సాగు కాకపోవడమేగాక, తాగునీటికి తీవ్ర ఇక్కట్లు పడ్డాం. గ్రామం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉంది. రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మంత్రి చొరవతో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులు పూర్తి కావడం రైతులకు వరం. మంత్రి ఈటల రాజేందర్‌కు రుణపడి ఉంటాం.

విలాసాగర్‌లో క్షీరవిప్లవం

రూ. 25 లక్షల విలువైన భవన నిర్మాణం ● డెయిరీ పార్లర్‌తో రూ.5లక్షల ఆదాయం రాక

బోయినపల్లి, న్యూస్‌టుడే

వ్యవసాయంతోపాటు పాడి వలన ఆర్థికాభివృద్ధి సాధ్యమని విశ్వసించారు ఆ గ్రామ రైతులు. సమష్టిగా ఉంటే ఏదైన సాధ్యమని నిరూపించారు. సుమారు మూడు దశాబ్దాల క్రితం పది మంది రైతులతో ఏర్పాటైన పాల కేంద్రం సొసైటీ కాల క్రమేణా ఆర్థికాభివృద్ధి సాధించింది. ఉమ్మడి జిల్లాలోనే ఇతర గ్రామాల వారికి ఆదర్శంగా నిలిచిన బోయినపల్లి మండలం విలాసాగర్‌లోని పాల కేంద్రంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

విలాసాగర్‌లో 30 ఏళ్ల క్రితం పది మంది సభ్యులతో పాల కేంద్రం సొసైటీని ఏర్పాటు చేసుకున్నారు. సొసైటీ ఏర్పాటు చేసిన అనంతరం కేవలం పన్నెండు లీటర్ల పాల ఉత్పత్తి మాత్రమే ఉండేది. అయితే సొసైటీ ఛైర్మన్ ముదుగంటి సంతుప్రకాశ్‌రెడ్డి గ్రామంలోని రైతులతో సమావేశాలు నిర్వహించారు. వ్యవసాయంతోపాటు పాడితో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని, అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో కాల క్రమేణా డెయిరీలో సభ్యుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం సభ్యులు 150 మంది ఉన్నారు. ప్రతి రోజు 400 లీటర్ల పాలను విక్రయిస్తున్నారు. పాల విక్రయం ద్వారా వచ్చిన ఆదాయంతో గ్రామంలో సొసైటీ కోసం స్థలం కొనుగోలు చేశారు. ఇందులో పాల కేంద్రం నిర్వహించడానికి భవనం నిర్మించడంతోపాటు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, పాడి రైతుల ఇళ్లలో శుభకార్యాలు జరిగిన సమయంలో ఫంక్షన్ చేసుకోవడానికి విశాలమైన భవనం నిర్మించారు. సుమారు రూ.25లక్షల విలువైన భవన సముదాయం సొసైటీ ఆధ్వర్యంలో ఉంది. దీంతోపాటు సొసైటీకి చెందిన ఓ ఇంటిని అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం సమకూర్చుకుంటున్నారు.

అదనపు ఆదాయం కోసం...

పాల విక్రయంతో వచ్చిన ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై సొసైటీ పాలకవర్గం దృష్టిసారించింది. పాల పదార్థాలు విక్రయించాలని నిర్ణయించారు. ఎనిమిదేళ్ల క్రితం డెయిరీ ఏర్పాటు చేశారు. ఇందులో ఒక వ్యక్తిని నియమించి వేతనం చెల్లిస్తున్నారు. పాలపదార్థాల విక్రయం ద్వారా రూ.5 లక్షల ఆదాయం సంపాదించారు. దీనికి సంబంధించిన ప్రత్యేక ఖాతాను నిర్వహిస్తున్నారు.



పాడి రైతుకు ప్రోత్సాహకంగా చీర అందిస్తున్న డెయిరీ ఛైర్మన్

పాడి గేదెలకు రుణసదుపాయం

పాలకేంద్రంలో పాలు పోస్తున్న రైతులకు డెయిరీ ఆధ్వర్యంలో బ్యాంకు రుణసదుపాయం కల్పిస్తున్నారు. రెండు విడతలుగా రూ.లక్ష విలువైన గేదెల కొనుగోలుకు సహకారం అందిస్తున్నారు. ప్రస్తుతం ఏడాదికి 40 మంది రైతులకు సదుపాయం కల్పిస్తున్నారు. పాలు పోస్తున్న రైతులకు జనశ్రీ బీమా సౌకర్యం కోసం డెయిరీ ఆధ్వర్యంలో రూ.225 చెల్లిస్తుండగా రైతు రూ.225 చెల్లించాల్సి ఉంటుంది. 145 మంది బీమా చేస్తున్నారు. బీమా చేసిన పాడి రైతుల కుటుంబాల్లోని 9నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఏడాదికి రూ.800 చొప్పున ఉపకార వేతనం అందిస్తున్నారు. అలాగే రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నారు.



విలాసాగర్‌లోని పాల కేంద్రం సొసైటీ భవనం

ప్రతి రోజు 40 లీటర్ల పాలు విక్రయం
రేగుల రామస్వామి, పాడి రైతు విలాసాగర్



ప్రతి రోజు స్థానిక డెయిరీలో 40 లీటర్ల పాలను పోస్తున్నాను. వ్యవసాయంతోపాటు పాల విక్రయం ద్వారా ఆదాయం సమకూరుతుందని నమ్మాను. ప్రస్తుతం నాలుగు ఆవులు, రెండు గేదెలు ఉన్నాయి. ప్రతి నెలా రూ.45వేల వరకు పాలపై ఆదాయం వస్తుంది. పశువుల దాణా, ఖర్చులు పోగా రూ.15 వేల వరకు ఆదాయం మిగులుతుంది.

ప్రతి ఇంట్లో పాడిగేదె ఉండాలి
ముదుగంటి సంతుప్రకాశ్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్



పాడితో ఆర్థికాభివృద్ధి సాధ్యమని నాతో పాటు సభ్యులందరు విశ్వసించడంతోనే సొసైటీ అభివృద్ధి పథంలో ఉంది. గ్రామంలో పాడి సంపద అధికంగా ఉంది. సొసైటీలోని సభ్యులు ప్రతి రోజు 400 లీటర్ల పాలు పోస్తున్నారు. నేను రోజు 30 లీటర్ల పాలను కేంద్రంలో పోస్తున్నాను. ఏడాదిలో 1.12 లక్షల లీటర్ల పాలను విక్రయించగా రూ.30.42లక్షల ఆదాయం రైతులకు అందింది. 200 మందికి బోనస్ ఇచ్చాం.

పాలకులది కపట ప్రేమే

- కౌలు రైతులు, కార్మికులకు అన్యాయం
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య

జమ్మికుంట, న్యూస్‌టుడే: రైతాంగంపై కపట ప్రేమను ప్రదర్శిస్తూ గిమ్మిక్కులతో ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య పేర్కొన్నారు. సీపీఎం జిల్లా 8వ మహాసభలను జమ్మికుంటలో శనివారం ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు పలు రకాలుగా అన్యాయం చేస్తున్నారన్నారు. శాసనసభలో రెండు రోజుల పాటు చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రైతాంగానికి చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. రైతులకు ప్రయోజనం చేస్తున్నామంటున్న పాలకులు ఖమ్మంలో ధరల విషయమై ప్రశ్నించిన రైతుల చేతులకు బేడీలు వేయించారని ధ్వజమెత్తారు. పత్తి సేద్యంతో నష్టం ఉందని, ధరలు ఉండవని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో మిర్చి సేద్యం చేస్తే కనీస మద్దతు ధరలు లేక అల్లాడారన్నారు. కౌలు రైతులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతులకు రూ.6 లక్షలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన చేశారని, పలువురు రైతులు ఆత్మహత్యకు పాల్పడితే ఇతర కారణాలను చూపించి సాయం అందించటంలేదన్నారు. తెలంగాణలో గతం కంటే రైతు ఆత్మహత్యలు పెరిగాయని, పాలకులు పారిశ్రామికులకు, వ్యాపారులకు కొమ్ముకాస్తూ రైతాంగానికి, కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. పదేళ్లుగా కార్మికులకు, కూలీలకు కనీసం వేతన చట్టం ముఖ్యమంత్రి తీరుతోనే అమలుకు నోచలేదన్నారు. పాలకులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కొలువుల కోసం ఆందోళనలు చేసినా లక్షా 7వేల ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జి.ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వర్న వెంకట్‌రెడ్డి, వెంకటస్వామి, మిల్కూరి వాసుదేవరెడ్డి, రాజ్‌కుమార్, రాజిరెడ్డి, సంపత్, కొప్పుల శంకర్, తిరుపతి పాల్గొన్నారు.


నిందితుడి అరెస్టు చూపిస్తున్న ఏసీపీ పి.వెంకటరమణ

బెదిరించి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అరెస్టు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : వ్యక్తికి సంబంధించిన ఏకాంతపు వీడియోలు ఉన్నాయని బెదిరించి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని మూడో ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. శనివారం మూడో ఠాణాలో కరీంనగర్ అర్బన్ ఏసీపీ పి.వెంకటరమణ, ఠాణా సీఐ విజయ్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి అరెస్టు చూపించారు.. ఏసీపీ వివరాల ప్రకారం.. కరీంనగర్ ప్రకాశంగంజ్‌కు చెందిన తనుగుల అనిల్‌కుమార్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు.. హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన మేకల శేఖర్ మూడు నెలల క్రితం అనిల్‌కుమార్‌కు ఫోన్‌చేశాడు.. తన వద్ద ఏకాంత వీడియోలు ఉన్నాయని వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించాడు. బయపడిన అనిల్‌కుమార్ తన వీడియోలను సామాజిక మాధ్యమంలో పెట్టకుండా ఉండేందుకు హౌసింగ్ బోర్డు కాలనీలోని వరాహస్వామి ఆలయం వద్ద రూ.2లక్షలు శేఖర్‌కు అందజేశాడు. వీడియోలను అనిల్‌కు ఇవ్వకుండా ఉన్న శేఖర్ ఆరురోజుల కిందట తిరిగి ఫోన్‌చేశాడు. ఏకాంతపు వీడియోలు డిలిట్ చేయలేదని, తిరిగి సామాజిక మాధ్యమంలో పెడతానని బెదిరించి రూ.3లక్షలు డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని తన స్నేహితులతో చెప్పి వారితో కలిసి అనిల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనిల్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన మూడో ఠాణా పోలీసులు శనివారం ఉదయం హౌజింగ్‌బోర్డుకాలనీలో శేఖర్‌ను అరెస్టు చేశారు. మొదట ఇచ్చిన రూ.2లక్షలతో కొనుగోలు చేసిన ఒక బంగారు గొలుసు, ఒక ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్సై అన్వర్, కానిస్టేబుళ్లు రమేష్, మధూకర్‌లను ఏసీపీ అభినందించారు.

మద్యం దుకాణంలో చోరీ


మద్యం దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ ఉషారాణి

రామడుగు, న్యూస్‌టుడే: మద్యం దుకాణం తాళం పగులగొట్టిన దుండగులు మద్యం బాటిళ్లు, సీసీ కెమెరాల పరికరాలను ఎత్తుకెళ్లిన సంఘటన రామడుగు మండలం వెదిర అడ్డరోడ్డు వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. వెదిర అడ్డరోడ్డు సమీపంలోని రాజాజీనగర్ చివరి ఇంట్లో లక్ష్మీ వైన్స్ నిర్వహిస్తున్నారు. గత కొన్నాళ్లుగా స్థానికులు తమ ఇళ్ల సమీపంలో మద్యం దుకాణం వద్దని ఆందోళనకు దిగుతుండటంతో మరో చోట భవన నిర్మాణం చేపట్టారు. వారం రోజుల్లో దుకాణాన్ని అక్కడికి మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం రూ.4.15 లక్షల విలువైన మద్యం తీసుకువచ్చారు. రాత్రి 9:30 గంటలకు సిబ్బంది దుకాణం మూసి వేసి, ఇంటికి చేరుకున్నారు. వేకువజామున స్వీపరు మద్యం దుకాణానికి చేరుకొని పరిశీలించగా ప్రధానం ద్వారంతో పాటు, భవనం రెండు తలుపులకు ఉన్న తాళం వేసే కొక్కాలు పగులగొట్టారని యజమానికి సమాచారం అందించాడు. దుకాణం నిర్వాహకులు వచ్చి పరిశీలించగా రూ.15 వేల నగదు, రూ.4.30 లక్షల మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దుకాణం ముందున్న సీసీ కెమేరా తీగలను కత్తిరించిన దొంగలు, లోనికి ప్రవేశించి వీడియో చిత్రీకరణను నిక్షిప్తం చేసుకునే డీవీఆర్ పరికరాన్ని సైతం ఎత్తుకెళ్లారు. దీంతో జరిగిన సంఘటనను గుర్తించడానికి వీలులేకుండా పోయింది. సంఘటన స్థలానికి చేరుకున్న కరీంనగర్ గ్రామీణ ఏసీపీ ఉషారాణి ఘటనపై ఆరా తీశారు. క్లూస్ బృందం వేలిముద్రలు సేకరించారు. ఎస్సై నరేష్‌రెడ్డి సిబ్బందితో కలిసి సమీపం గ్రామాల్లోని సీసీ కెమేరాల పుటేజీలను పరిశీలిస్తున్నారు. యజమాని సామల మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, విచారణ చేస్తున్నామని ఎస్సై వివరించారు.

25 చెరువుల పునరుద్ధరణకు అనుమతి

జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే: మిషన్ కాకతీయ పథకం ద్వారా జగిత్యాల జిల్లాలో 25 చెరువులు, కుంటల పునరుద్ధరణకు పరిపాలన అనుమతి మంజూరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం జీవోలను జారీచేసింది. కొడిమ్యాల మండలం దమ్మయ్యపల్లిలోని వరదరాజ చెరువు, నాచుపల్లి కుమ్మరికుంట, పోచమ్మకుంట, ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట పెద్దచెరువు, వర్షకొండ కొత్తకుంట, తిమ్మాపూర్ పాతచెరువు, ఎర్ధండి ఊర చెరువు, డబ్బ గ్రామంలోని చింతల చెరువు, కోరుట్ల కుమ్మరికుంట, పులికుంట, జోగిన్‌పల్లి పోతనికుంట, ఐలాపూర్ జడబాలకుంట, నందనికుంట, ధర్మపురి మండలం నేరెళ్ల ఔసులకుంట, పెద్దనక్కలపేట రాయికుంట, బుగ్గారం పెద్దమ్మకుంట, గోపులాపూర్ ఊరచెరువు, గొల్లపల్లి మండలం రాపల్లి గజబానిమట్టు, గుంజపడుగు వాగుబంజరిమట్టు, కథలాపూర్ పోచమ్మకుంట, తాండ్ర్యాల తాండ్రాల ఊరచెరువు, సిరికొండ బోనగిరి కుంట, బీర్‌పూర్ మండలం కమ్మునూరు రావికుంట, తాళ్లధర్మారం కుమ్మరికుంట, సారంగాపూర్ మండలం రేచపల్లి సామల్లకుంటలకు నిధులను కేటాయిస్తూ అనుమతించారు. టెండర్లను పిలిచి తద్వారా పనులను చేపట్టాలని ఉత్తర్వుల్లో వెలువరించారు.

దివ్యాంగుడిగా తిరిగొచ్చిన గల్ఫ్ వలస కార్మికుడు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి కోసం దుబాయ్ వెళితే.. అక్కడ మోసపోయి.. ప్రమాదం బారిన పడి దివ్యాంగుడిగా తిరిగొచ్చాడు. బాధితుల కథనం ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్లకు చెందిన చిలుమూరి చంద్రశేఖర్ ఉపాధి నిమిత్తం 2007లో దుబాయ్ వెళ్లడానికి అప్పు చేసి రూ.1.30లక్షలను ఏజెంట్ చేతిలో పోశాడు. వర్క్‌వీసాతో పంపించాల్సిన ఏజెంట్ విజిట్ వీసాపై దుబాయ్ పంపించాడు. భాష రాని చంద్రశేఖర్ దుబాయ్‌లో అక్రమంగా ఉంటూ పదేళ్లు వెట్టి చాకిరి చేశాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 5న పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు భారీ నిచ్చెన మీద పడడంతో చంద్రశేఖర్ కాళ్లు విరిగిపోయాయి. ఆసుపత్రిలో పడేసి యజమాని జారుకోవడంతో నరక యాతన అనుభవించాడు. సమాచారం అందుకున్న మైగ్రేట్ రైట్ కౌన్సిల్ దుబాయ్ కన్వీనర్ జె.శ్రీనివాస్ చొరవ తీసుకొని భారత రాయబార కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఖర్చులు భరించి అతన్ని పంపించడంతో శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. తాను స్వదేశానికి రావడానికి కృషి చేసిన గిరీష్, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, నర్సింహనాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనీకృత అబోతుల వీర్యకేంద్రం డీడీగా విజయ్‌రాజ్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఘనీకృత అబోతుల వీర్య కేంద్రం ఉప సంచాలకులుగా డా.ఎస్.విజయ్‌రాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా కె.అశోక్‌రాజ్‌ను నియమించారు. విజయ్‌రాజ్ ప్రస్తుతం వనపర్తి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

గడ్డివాములు, ఎడ్లబండి దగ్ధం

మల్యాల, న్యూస్‌టుడే: మల్యాల మండలం తాటిపల్లిలో ఎనుగుల మల్లేశం అనే రైతుకు చెందిన గడ్డివాములు, ఎడ్ల బండి అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న పూరిగుడిసె కూడా పాక్షికంగా దెబ్బతింది. గడ్డివాము నుంచి మంటలు లేస్తుండటంతో స్థానికులు వెంటనే గమనించి మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు జగిత్యాల నుంచి వచ్చి, మంటలను ఆర్పారు. కాగా ప్రమాదానికి గల కారణం తెలియరాలేదు.

దళిత హక్కుల కోసం పోరుబాట

అంబేడ్కర్ యువజన, ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం


మాట్లాడుతున్న అంబేడ్కర్ యువజన, ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం

జమ్మికుంట, న్యూస్‌టుడే: ఆంధ్ర పాలకుల హయాంలో కంటే రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల కాంతం పేర్కొన్నారు. శనివారం జమ్మికుంటలో జరిగిన దళిత ఆత్మగౌరవ మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడి సాధించిన రాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని దుయ్యబట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో పలు రకాలుగా ఆందోళనలు, రైలు రోకోలు చేసినా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంకులు చెప్పలేదని తెలిపారు. తెలంగాణ పాలకులు అడుగడుగునా నిర్బంధం విధిస్తూ దళితుల హక్కులను కాలరాస్తుందని, ఇందుకు జిల్లాలో జరిగిన పలు ఘటనలే సాక్ష్యమన్నారు. నేరెళ్లలో దళితులపై జరిగిన దాడులతో బాధితులు కనీసం సంసారం చేయని దుస్థితి ఉందని ఆవేదనను వ్యక్తం చేశారు. నిత్యం దళితులపై దాడులు జరుగుతున్నా పాలకులు స్పందించి న్యాయం చేసే పరిస్థితుల్లో లేరన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిన పాలకులు రాష్ట్రంలో దళితులపై నిర్బంధాన్ని సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా దళిత జాతి ఏకమై పోరు చేసి దళిత హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంకూరి సురేంద్ర సన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం దళితులపై దాడులు జరుగుతున్నాయని, దళితుల హక్కులను కాలరాస్తున్న వారికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్, జిల్లా మాజీ అధ్యక్షుడు మేడి మహేష్, నాయకులు బత్తుల పాండు, మంథని ప్రశాంత్, రేణికుంట్ల రవీందర్, రాచపల్లి వంశీకుమార్, పోడేటి వేణు, వీరస్వామి పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు


ఎస్పీ విశ్వజిత్

జగిత్యాల, న్యూస్‌టుడే: మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన దరిమిలా జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీసులు శనివారం గట్టి భద్రతాచర్యలు తీసుకున్నారు. సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్ కంపాటి జిల్లా కేంద్రానికి వచ్చారు. డీఎస్పీ భద్రయ్య, పట్టణ సీఐ ఆర్.ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అన్ని ప్రాంతాల్లో తిరిగి పరిస్థితి పర్యవేక్షించారు. అదనపు బలగాలను మోహరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్ కంపాటి మాట్లాడుతూ.. మల్లాపూర్ సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వేడుకలు శాంతి యుతంగా జరగాలి

ఎస్పీ అనంతశర్మ

జగిత్యాల, న్యూస్‌టుడే: జిల్లాలో నూతన సంవత్సర స్వాగత వేడుకలు శాంతి యుతంగా జరగాలని జిల్లా ఎస్పీ బి.అనంతశర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 31వ తేదీ రాత్రి 45 చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని రాత్రి ఒంటి గంట తర్వాత రహదారులపై ఎవరూ తిరగొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతామని జిల్లా కేంద్రం సహా కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి పట్టణాల్లో ముమ్మర తనిఖీలు చేస్తామన్నారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద గట్టి భద్రత చర్యలు తీసుకుంటామని పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకుని తమ పిల్లలను రాత్రివేళ బయటకు పంపొద్దన్నారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో జరుపుకుని శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్పీ పేర్కొన్నారు.

నేడు జరిగే ఈనాడు క్రికెట్ పోటీలు

స్థలం: ఎస్ఆర్ఆర్ కాలేజ్ గ్రౌండ్

సీనియర్స్ విభాగం - పూల్ - ఎ

1. కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, సింగాపూర్
3. వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కరీంనగర్ — 31–12–17 (ఉ॥ 8.00)

6. ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, కరీంనగర్
8. జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, కరీంనగర్ — 31–12–17 (ఉ॥ 10.30)

11. నిగమ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి
12. ట్రినిటీ డిగ్రీ కళాశాల, పెద్దపల్లి — 31–12–17 (మ॥ 12.30)

19. జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (జె.యం.టి.కె) కరీంనగర్
20. వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కరీంనగర్ — 31–12–17 (మ॥ 2.30)

సీనియర్స్ విభాగం - పూల్ - బి

1. శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కరీంనగర్
3. శివాని డిగ్రీ, పిజీ కళాశాల, కరీంనగర్ — 31–12–17 (ఉ॥ 8.00)

6. శాతవాహన విశ్వ విద్యాలయం, కరీంనగర్
8. జె.యన్.టి.యు. మంథని — 31–12–17 (ఉ॥ 10.30)

11. అపూర్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్
13. శ్రీ చైతన్య డిగ్రీ, పిజి కళాశాల, గోదావరిఖని — 31–12–17 (మ॥ 12.30)

19. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, కరీంనగర్
20. వాగేశ్వరి డిగ్రీ కళాశాల, కరీంనగర్ — 31–12–17 (మ॥ 2.30)

రేపు (01-01-2018) జరిగే మ్యాచ్‌లు; స్థలం: ఎస్ఆర్ఆర్ కాలేజ్ గ్రౌండ్

సీనియర్స్ విభాగం - పూల్ - ఎ

1. (ఉ॥ 8.00): వికాస్ డిగ్రీ కళాశాల కరీంనగర్ V/s. ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కరీంనగర్
2. (ఉ॥ 10.30): కమలా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ / వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ జట్లలో గెలిచిన జట్టుపై శ్రీ హంసవాహిని డిగ్రీ కళాశాల, సిరిసిల్ల తలపడుతుంది.
3. (మ॥ 12.30): ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, కరీంనగర్ / జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, కరీంనగర్ జట్లలో గెలిచిన జట్టుపై వివేకానంద డిగ్రీ, పిజీ కళాశాల, కరీంనగర్ తలపడుతుంది.
4. (మ॥ 2.30): నిగమ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి / ట్రినిటీ డిగ్రీ కళాశాల, పెద్దపల్లి జట్లలో గెలిచిన జట్టుపై వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, కరీంనగర్ తలపడుతుంది.

సీనియర్స్ విభాగం - పూల్ - బి

1. (ఉ॥ 8.00): వాగేశ్వరి ఫార్మాసిటికల్ సైన్స్, కరీంనగర్ V/s. మథర్‌థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పెద్దపల్లి
2. (ఉ॥ 10.30): శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కరీంనగర్ / శివాని డిగ్రీ, పిజీ కళాశాల, కరీంనగర్ జట్లలో గెలిచిన జట్టుపై శ్రీ అరునోదయ డిగ్రీ కళాశాల, కోరుట్ల తలపడుతుంది.
3. (మ॥ 12.30): శాతవాహన విశ్వ విద్యాలయం, కరీంనగర్ / జె.యన్.టి.యు. మంథని జట్లలో గెలిచిన జట్టుపై రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల జగిత్యాల తలపడుతుంది.
4. (మ॥ 2.30): అపూర్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్ / శ్రీ చైతన్య డిగ్రీ, పిజి కళాశాల, గోదావరిఖని జట్లలో గెలిచిన జట్టుపై అక్షయ డిగ్రీ కళాశాల, కరీంనగర్ తలపడుతుంది.

సంప్రదించాల్సిన ఫోన్: 8008551057, 8008001705

యువ.. నూతన తోవ

గతేడాది అనుభవాలపై మననం ● కొత్త లక్ష్యాలు, అలవాట్లకు సిద్ధం




న్యూస్‌టుడే, శాతవాహన విశ్వవిద్యాలయం


విద్యార్థుల సంఖ్య	ఇంటర్మీడియట్ : డిగ్రీ : 19,424	ఇంజనీరింగ్: 1989	ఎంబీఏ, ఎంసీఏ: 1758	పాలిటెక్నిక్: 3600	బీఈడీ: 2,200

నూతన వసంతం.. నూతనోత్సాహంతో అడుగుపెడతాం.. కొత్త ఆలోచనలు, సరి కొత్త అలవాట్లు.. చెడు వదిలి మంచిని పెంచుకోవాలనే ప్రతిజ్ఞ... ఇదీ యువతరం ముందున్న లక్ష్యం.. 2017 ఏమిచ్చింది.. సాధించింది ఏమిటీ అనేది గతం.. ఇప్పుడు కావాల్సింది భవిష్యత్ ప్రణాళిక. . 2018 సంవత్సరంలో ఏం సాధించాలన్నది కీలకం.. విద్యార్థులు, ఉద్యోగార్థులు అత్యధికంగా ఉన్న జిల్లా మనది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు కొత్త సంవత్సరం రోజున ఒక లక్ష్యం నిర్ధారించుకోవాల్సిన తరుణం. అయితే అది త్రికరణ శుద్ధిగా విశ్వసించేది కావాలి. . ఏదో ఒకటి అనుకుని ఒకటి రెండు రోజులు దాని కోసం శ్రమించి ఆపై నిష్క్రమించడంతో ప్రయోజనం శూన్యం.. అలా కాకుండా 2018 సంవత్సరం గుర్తుకొస్తే చాలు.. ఆది నాకు ఫలాన విజయాన్నిచ్చింది అనే విధంగా నిలవాలి. అందుకు యువత చేయాల్సిన, అనుసరించాల్సిన వ్యూహం ఎంతో కీలకం. విద్యార్థులు, నిరుద్యోగుల తమ గురి తప్పకుండా కొత్త ఏడాదిపై దృష్టి నిలపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.


గతం, భవిష్యత్‌పై యువత స్పందన : ప్రస్తుత సంవత్సరంలో లక్ష్యం ఏమిటీ, గత సంవత్సరం మిగిల్చిన అనుభూతిపై 'న్యూస్‌టుడే' సర్వే నిర్వహించింది. 200 మంది యువతీ, యువకులు భాగస్వాములయ్యారు.




గత సంవత్సరం సాధించిన విజయం ఏమిటీ ?
- ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత : 45
- ప్రైవేటు ఉద్యోగంలో చేరిక : 15
- ప్రభుత్వ ఉద్యోగం లభించింది : 5
- చెప్పుకోవడానికి ఏమి లేదు : 35




2017లో నిర్దేశించుకున్న మంచి అలవాట్లు పాటిస్తున్నారా ?
- కొంతకాలానికి పరిమితం: 25
- నెల రోజలకు స్వస్తి : 25
- కొనసాగిస్తూనే ఉన్నాం : 35
- ఒకే ఒక్క రోజు : 15



గతేడాది వదులుకున్న చెడు అలవాటు ?
- మద్యానికి దూరం : 25
- నిర్లక్ష్యం పోయింది : 35
- పరీక్షల భయం వీడింది : 15
- ధూమపానం మానేశాం : 25



2018లో లక్ష్యం ఏమిటీ ?
- ఉద్యోగం సాధించడం : 45
- ఉన్నత విద్య : 30
- స్వయం ఉపాధి : 15
- మంచి మార్కుల సాధన 10



నూతన సంవత్సరం వదులుకునే దురలవాటు ?
- సామాజిక మాధ్యమాలకు దూరం : 25
- ధూమపానం, మద్యం వదులుకోవడం : 35
- బద్ధకం వీడాలి : 20
- ప్రతికూల దృక్పథం వీడటం : 20

ఉత్తమ మార్గాలివిగో

లక్ష్య నిర్ధారణతోనే విజయం సాధించలేం. దానికి అనుగుణంగా వ్యక్తిత్వం మార్చుకుంటే మేలు. సమయం సద్వినియోగంతో కీలకం. విద్యార్థి, ఉద్యోగార్థి, స్వయం ఉపాధి ఔత్సాహికులు అనుకూల మార్గాలను అన్వేషించాలి.

విద్యార్థులు ఇవి గుర్తించండి

- సమయం కీలకం. సద్వినియోగం కోసం ప్రణాళిక అవసరం
- పరీక్షలు సమీపిస్తుంటే ఒత్తిడిని దరి చేరనీయవద్దు
- చదువంటే నిద్రాహారాలు మానుకోవడం కాదు. వేళ ప్రకారం నిద్ర, ఆహారం అవసరం
- చదివితే గుర్తున్నవే చదవడం కాదు.. రాని అంశాలపై దృష్టి సారించాలి
- అలాగే రాని అంశాలను పట్టుకుని కూర్చుంటే లాభం ఉండదు. మిగితావి చదువుకోవాలి
- ప్రయోగ పరీక్షలపై నిర్లక్ష్యం తగదు. ప్రయోగాత్మక విషయ పరిజ్ఞానం మంచిది
- గత మాదిరి ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల సరళి తెలుస్తుంది
- సందేహాల నివృత్తికి ఇదే సమయం. వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాలి

కఠిన అంశాలు, అధిక మార్కులు గల పాఠ్యాంశాలపై పునశ్చరణ

- ఉద్యోగార్థుల ప్రయోజనార్థం
- విద్యార్హతకు తగిన ఉద్యోగాలను గుర్తించాలి. వాటికి సంబంధించి ప్రాథమిక సిలబస్ తెలుకోండి
- ఉద్యోగం ఏదైనా పోటీ పరీక్షలన్నింటికి ఉపయోగపడే అంశాలుంటాయి. వాటిని గుర్తించి ఉద్యోగ ప్రకటన వచ్చే వరకు సాధన చేయాలి
- సాధారణంగా వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జి, అరిథ్‌మెటిక్, రీజనింగ్, సాంకేతిక అంశాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలి
- ఉద్యోగ ప్రకటన వచ్చాకే చదువుతాం అనే ధోరణి వీడాలి. ప్రతి రోజు పరీక్ష ఉన్నట్టుగా భావించి అభ్యసించాలి
- కఠిన అంశాలు ఉంటే ముందే శిక్షణ తీసుకుంటే పరీక్ష సమయంలో ఒత్తిడి లేకుండా చదువుకోవచ్చు
- గతంలో ఒక ఉద్యోగానికి ప్రయత్నించి విఫలమై అదే ఉద్యోగం కావాలంటే గతానికి మించి సాధన అవసరం. గత లోపాలు

ఉత్తమ కంపెనీ లక్ష్యం - కౌశిక తనుకు, సీఏ విద్యార్థిని



జీవితాశయం చార్టర్డ్ అకౌంటెంట్ అవ్వాలి. అందుకే ఐపీసీసీలో ప్రవేశం తీసుకున్నా. ప్రథమ సంవత్సరం.. ఇది నాకెంతో కీలకం. ఎందుకంటే మొదటి పరీక్షలోనే ఉత్తీర్ణత సాధించాలి. బ్యాక్‌లాగ్ ఉండకూడదనేది నా కోరిక. మొదటి నుంచి ఇదే విధానం కొనసాగితే చివరి సంవత్సరంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా సీఏ ఉత్తీర్ణత సాధించవచ్చు. ఆర్టికల్స్ కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి. ఆపై ఉత్తమ కంపెనీలో ఉద్యోగం చేయడంతో పాటు అక్కడ రాణించాలని ఉంది.

కల సాకారమయ్యే సంవత్సరం



- సౌజన్య వంగల, బీటెక్ చివరి సంవత్సరం

నాకు 2018 సంవత్సరం కీలకం. ఎందుకంటే నాన్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో ఏఈ.. నాన్న స్ఫూర్తిగా ఎలక్ట్రికల్ ఇంజనీర్ కావాలనేది నా ఆశయం. అందుకే బీటెక్‌లో ఈసీఈ బ్రాంచిలో చేరా.. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం కావడంతో ఇంజనీరింగ్ పట్టాతో ఉద్యోగంలో చేరాలని ఉంది. జీవితాశయం నెరవేరే సంవత్సరంగా భావిస్తున్నాం. అందుకే ప్రాంగణ నియామకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక, సాధన కొనసాగుతోంది.

నిరంతర విద్యుత్తు వద్దన్న రైతులు

మంథని, న్యూస్‌టుడే: కొందరు రైతులు తమకు నిరంతర విద్యుత్తు సరఫరా వద్దంటున్నారు. మల్హర్ మండలం పెద్దతూండ్ల పంచాయతీకి చెందిన 20 మంది రైతులు శనివారం మంథని ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి వచ్చి డీఈ తిరుపతిని కలిశారు. నిరంతర విద్యుత్తు సరఫరా నుంచి తమ పంచాయతీని మినహాయించాలని కోరారు. వినతిపత్రం కూడా సమర్పించారు. 24 గంటల విద్యుత్తు సరఫరా ఇస్తే మేలు కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని వారు పేర్కొన్నారు. గ్రామానికి వచ్చి రైతులందరీ అభిప్రాయాలను తీసుకున్నా పరవాలేదన్నారు. లోవోల్టేజీ సమస్య కారణంగా మల్లారం విద్యుత్తు ఉపకేంద్రం నుంచి ఒక ఫీడర్‌కు విద్యుత్తు సరఫరా చేయడం వల్ల గ్రామంలో సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.



క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభిస్తున్న ప్రభుత్వ ఛీప్‌విప్ ఈశ్వర్

సినిమా చిత్రీకరణ ప్రారంభం

రాంమందిర్‌ఏరియా, న్యూస్‌టుడే: గ్రేట్‌బాక్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 'అసురం' చిత్రం చిత్రీకరణను శనివారం గోదావరిఖనిలో ప్రారంభించారు. దర్శకుడు రాజేష్‌గౌతమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా జవహర్‌నగర్‌లోని దుర్గామాత ఆలయంలో ప్రభుత్వ ఛీప్‌విప్ కొప్పుల ఈశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నటీ నటులపై క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు. అనంతరం పట్టణంలో పలు సన్నివేశాలు చిత్రీకరించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు కోరుకంటి చందర్, నటీ నటులు శ్రీరామ్, మధుశ్రీ, నిర్మాత సతీష్‌సామ్రాజ్, దర్శకుడితో పాటు పలువురు నటులు పాల్గొన్నారు.

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).



29 అక్టోబరు

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.



పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం *(204)* నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. *2011-12, 2014-15* లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్టాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్‌ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబె ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.




30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

హాయ్! బుజ్జీ!!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...



ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవును! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్కీ, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్కీ, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎమోజీల సందడి..



ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లాడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.



జెండా ఆవిష్కరిస్తున్న అంజయ్య

మున్సిపల్ కార్మికుల పట్ల సవతితల్లి ప్రేమ తగదు

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణవాదంతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ కార్మికుల పట్ల సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. అంజయ్య పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లిలో యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించారు. ముందుగా ఐబీ అతిథిగృహం నుంచి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అమర్‌చంద్ కల్యాణ మండపంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్మికులు పోరాటం చేసి వేతనాల పెంపును సాధించుకున్నారని తెలిపారు. కానీ జీహెచ్ఎంపీ మినహా మిగతా జిల్లాల్లో ఎక్కడా మున్సిపాలిటీ కార్మికులకు వేతనాలు పెరగలేదని తెలిపారు. ఎన్నికల సమయంలో జీవో నంబర్ 14 ప్రకారం వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి మాట ఇచ్చి తప్పారని ఆరోపించారు. వేతనాల పెంపుతోపాటు, ఉద్యోగ భద్రత కోసం కార్మిక సంఘాలు ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తోందని చెప్పారు. స్వచ్ఛభారత్, బతుకమ్మ పండుగతోపాటు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహించడం వల్లే రాష్ట్రం ఆదర్శంగా నిలబడిందన్నారు. కానీ పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికుల వేతనాల పెంపునను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధనకు జనవరి 6,7 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మున్సిపాలిటీ కార్మికుల మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జనగాం రాజమల్లు, జిల్లా కార్యదర్శి ముత్యంరావు, జ్యోతి, సంయుక్త కార్యదర్శి కుమారస్వామి, రవీందర్, లలిత, వెంకటస్వామి, రవి, పద్మ, రమణ, సునీత, కిషన్, నాగమణి, నర్సయ్య, చంద్రయ్య, రాజేంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ.7:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC (TTD): **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూపి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు.

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ-అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

బాధ్యతగా విధులు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విశ్వజిత్ కాంపాటి

సిరిసిల్ల గ్రామీణం, న్యూస్‌టుడే : విధుల పట్ల హోంగార్డులు నిర్లక్ష్య ధోరణి వీడి వారికి కేటాయించిన సమయం వరకు బాధ్యతలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి అన్నారు. శనివారం సిరిసిల్లలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో హోంగార్డ్ దర్బార్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. జిల్లాలోని హోంగార్డులు కానిస్టేబుల్‌లతో సమానంగా సేవలు అందిస్తున్నారని వారి సేవలు మరువలేనివన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలున్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దూర ప్రాంతాల నుంచి విధులకు హాజరయ్యే హోంగార్డులకు బస్‌పాస్ సౌకర్యం కల్పించేలా కృషిచేస్తానన్నారు. విధులపట్ల అలసత్వం ప్రదర్శించినా, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్, డీఎస్పీ వెంకటరమణ, సీఐ శ్రీనివాస్‌రావు, రజనీకాంత్, సుబ్రమణ్యం, సీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తెల్లవారు వరకు డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీలు

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశ్రుతి దొర్లకుండా ఉండేందుకు డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 5 గంటల వరకు పట్టణమంతా పోలీసులు విస్తృత తనిఖీలు చేపడతారని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామమని జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. బహిరంగంగా మద్యం తాగినా, మద్యం తాగి వాహనాలు నడిపినా, నెంబర్ లేకుండా, సరైన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపే వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు.

కేసుల వివరాలు వెల్లడి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తర్వాత శాంతికి విఘాతం కలిగిస్తున్న 11 మందిపై రౌడీషీట్ తెరిచామని ఎస్పీ తెలిపారు. అక్రమంగా కలిగిఉన్న తుపాకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. 20 మంది నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై కేసులు నమోదు చేశామన్నారు. ఇసుక మాఫియా నిర్మూలన, మట్కా, జూదంపై ఉక్కుపాదం మోపడం, కల్తీ నూనె, మిల్లులు సీజ్ చేశామన్నారు. షీ టీం ఆధ్వర్యంలో 180 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామని, 25 మందిని బైండోవర్ చేశామని, రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటి వరకు 112 మంది గాయపడగా, 11 మంది చనిపోయారన్నారు. రూ.15.31 లక్షల సొత్తులో 14.97 లక్షలు రికవరీ చేశామన్నారు. బహిరంగంగా మద్యం తాగిన 513 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు.



సీతారాంపూర్-తీగలగుట్టపల్లె రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి ఈటల

రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలుపుతాం

రాష్ట్ర ఆర్థిక పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

సీతారాంపూర్(కరీంనగర్ గ్రామీణం), న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కొత్తపల్లి మండలం సీతారాంపూర్ నుంచి కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లె వరకు రూ.2.80కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు శనివారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం రెడ్డి సంఘం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కనీస అవసరాల కోసం దరఖాస్తులు ఇచ్చి దండం పెట్టిన స్థితి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. నిధులు, విజన్‌తో మూడున్నరేళ్లలో అనేక సమస్యలు పరిష్కరించుకుని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదిగామన్నారు. తెలంగాణను దేశ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులందరి కోసం కృషి చేస్తున్న హైదరాబాద్‌లోని రెడ్డి వసతి గృహానికి మరింత చేయూతనిచ్చి పరిపుష్టం చేసేందుకు రూ.10కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడంతో పాటు స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ సంస్థ కల్యాణ మండపం వరకు తారు రోడ్డు, ప్రహరీ నిర్మాణం, వసతి గృహంలో సౌకర్యాలు కల్పించి మరింత గొప్పగా తీర్చిదిద్దడానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐడీసీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్లు ఈద శంకర్‌రెడ్డి, అక్బర్‌హుస్సేన్, జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రవిందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, ఎంపీపీ వి.రమేష్, జడ్పీటీసీ సభ్యుడు ఎ.శ్రీనివాస్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమిలుద్దిన్, సర్పంచులు మల్లయ్య, సాగర్, రెడ్డి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముద్దసాని లక్ష్మారెడ్డి, రవిందర్‌రెడ్డి, జగ్గారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు, పాల్గొన్న విద్యార్థులు

జోరుగా... హుషారుగా

ఆకట్టుకున్న యువ ఇంజినీర్ల నృత్యాలు

హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: స్వాగత వేడుకలు జోరుగా.. హుషారుగా సాగాయి. యువ ఇంజినీర్ల కేరింతలతో వేడుకలు హుషారెత్తించాయి. హుజూరాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ యంత్ర కళాశాలలో శనివారం అన్ని విభాగాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగత వేడుకలను కళాశాల ఆవరణలో వేర్వేరుగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. పాశ్చాత్య, సినీ పాటలకు నృత్యాలు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కందుకూరి శంకర్, వివిధ విభాగాధిపతులు డాక్టర్ వి.రాజేశ్వర్‌రావు, డాక్టర్ కల్లం రవీంద్రబాబు, డాక్టర్ వి.సతీష్‌కుమార్, డాక్టర్ వి.శర్మిల, డాక్టర్ యశ్వంత్ యోగీష్ పుండలిక్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో పాటు సంవత్సరాంతపు సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొన్నారు.

- న్యూస్‌టుడే, మల్యాల

జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు పొలాస విద్యార్థిని

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి.మానసరెడ్డి జనవరి 16-20వ తేదీ వరకు దిల్లీలో జరిగే జాతీయస్థాయి 'వాకో ఇండియా కిక్‌బాక్సింగ్' పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిథ్యం వహించేందుకు ఎంపికైంది. ఈనెల 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన 5వ తెలంగాణ స్థాయి కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వి.మానసరెడ్డి మొదటిస్థానంతో బంగారు పతకం సాధించి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయ పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మానసరెడ్డిని శనివారం కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జి.పద్మజ, విద్యార్థి వ్యవహారాల బాధ్యుడు డాక్టర్ పి.ప్రశాంత్, డాక్టర్ టి.శోభారాణి, కోచ్ సి.రామాంజనేయులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న డీన్ పద్మజ తదితరులు

మానకొండూర్

సేవలతోనే గుర్తింపు

శంకరపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగికి సేవలతోనే గుర్తింపు లభిస్తుందని జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని లింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రాజయ్య పదవీ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో కీలకమైందన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు రాజయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి భిక్షపతి, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ఎంఈవో శ్రీనివాస్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రఘుశంకర్‌రెడ్డి ఉన్నారు.

నూతన నియామకం

గన్నేరువరం, న్యూస్‌టుడే: మున్నూరు కాపు సంఘం మానకొండూర్ నియోజకవర్గ శాఖ యువజన విభాగం అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు సునీల్‌ను శనివారం నియమించినట్లు నియోజకవర్గ అధ్యక్షులు అవారు బాబు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం సంక్షేమానికి సమష్టిగా పాటుపడతానని అన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలంలోని తెనుగువాండ్లపల్లెలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. దళిత కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరు సమానమేని అన్నారు. కుల వివక్ష పాటిస్తే శిక్షార్హుల వుతారన్నారు. అంటరానితనాన్ని రూపు మాపడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీధర్, ఆర్ఐ భూపేశ్‌రెడ్డి, వీఆర్వో పర్శరాములు, దళితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నల్లగొండ(తిమ్మాపూర్): మండలంలోని నల్లగొండ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు హాజరై మాట్లాడారు. రెండు గ్లాసుల పద్ధతి వద్దని ఒకే గ్లాసు పద్ధతిని అనుసరించాలని సూచించారు. అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా జీవించాలని తెలిపారు. కార్యక్రమంలో దన్నమనేని సురేందర్ రావు, దన్నమనేని నర్సింగరావు, వీఆర్‌ఏ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి ఆర్.ఏ.ఖాన్‌లు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

గన్నేరువరం, న్యూస్‌టుడే: మండలంలోని వ్యవసాయేతర ఫర్టిలైజర్స్ డీలర్లకు ఈపోస్ యంత్రం పనితీరుపై శనివారం వ్యవసాయాధికారి విశ్వతేజ్ అవగాహన కల్పించారు. అభివృద్ధిబాటలో ముందంజగా సేంద్రియ ఎరువులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో మండలంలోని మాదాపూర్‌లో విశ్వతేజ్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రసాయనాల వాడకం వల్ల భూమి డొల్లగా మారడమే కాకుండా భూమి సాంద్రతను కోల్పోతుందన్నారు. జనవరి నుంచి ఎరువుల విక్రయాలు ఆధార్ అనుసంధానంతో నగదు రహిత లావాదేవీలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సమన్వయకర్త బోడ మాదవరెడ్డి, ఏఈవోలు సౌమ్య, స్వప్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

మానకొండూర్, న్యూస్‌టుడే: మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో ప్రతిభ గల పేద విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన జేటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మధుసూదనాచారి మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి స్ఫూర్తిగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గౌశెట్టి సత్యనారాయణ, కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, డైరెక్టర్లు బైరి శ్రీకర్, రాంరెడ్డి, ఉపాధ్యాయులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాగు వట్టిపోతే... తాగునీటికి ఇబ్బందులే

అర్కండ్ల(శంకరపట్నం),న్యూస్‌టుడే: వేసవి రాకముందే ఆ చిన్న గ్రామం తాగునీటి సమస్యతో తల్లడిల్లుతోంది. వాగు ప్రవాహం కనుమరుగైతే చాలు గ్రామాన్ని నీటి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. చిన్న గ్రామంలోని తాగునీటి ఎద్దడిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శంకరపట్నం మండలంలోని అర్కండ్ల గ్రామంలో తాగునీటి ఎద్దడితో ప్రజలు గత నెల రోజులుగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రక్షిత మంచినీటి బావి అడుగంటి పోవడంతో గ్రామంలోని బోరుమోటారు పెద్ద దిక్కుగా మారింది. వాగులోని నీటి ఊట వట్టిపోవడంతో రక్షిత మంచినీటి బావి నుంచి నీరు అరగంట అందించడం కష్టంగా మారింది. గత పదేళ్ల కిందట వాగు పరిసరాల్లో నిర్మాణం చేసిన బావి వాగులో నీరు ఉంటే తప్ప ప్రజలకు నీరందించని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో నూతన బావి నిర్మాణానికి గాను నిధులు మంజూరైనా కొన్ని కారణాలతో నిర్మాణానికి నోచుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులకు వినతి చేసినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. గత నెల రోజులుగా తాగునీటి సరఫరా అందక నానా అవస్థలు పడుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఇలా ఉంటే వేసవిలో తమ పరిస్థితి మరింత తీవ్రమవుతోందని ఆందోళన చెందుతున్నారు. నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులో నీరు ఎండిపోవడంతో గ్రామంలోని రక్షిత మంచినీటి బావితో పాటు ధర్మారం, కన్నాపూర్, గద్దపాక గ్రామాల రక్షిత బావిలో నీరు అడుగంటింది. అధికారులు ఎస్సారెస్పీ కాలువ ద్వారా వాగులోకి నీరు చేరేలా చొరవ చూపి తాగునీటి సమస్య దూరం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపడితే మేలు



అడుగంటిన రక్షిత మంచినీటి బావి దృశ్యం



నీటి ప్రవాహంలేని అర్కండ్ల వాగు ఇదే

నెల రోజులుగా ఇక్కట్లు: కనకయ్య, గ్రామస్థుడు



గ్రామంలో మంచినీటి బావి ఎండిపోయి నెలరోజులుగా నీటి ఎద్దడితో ఇక్కట్లు పడుతున్నాం. తాగునీటితో పాటు సాగునీరు కరవైంది. మంచినీటి బావిలో నీరు సమృద్ధిగా లేకపోవడంతో నిత్యం నీటి కష్టాలు తప్పడం లేదు. వాగులోకి నీటి తరలింపునకు చర్యలు చేపట్టి నీటి సమస్య పరిష్కరించాలి.

చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టాలి: చెర్ల శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచి



గ్రామంలోని వాగు ప్రాంతంలో చెక్ డ్యాం నిర్మాణం జరిగేలా అధికారులు ప్రతిపాదనలు చేయాలి. గ్రామంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న నీటి సమస్య తీర్చడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. నీటి సమస్య దూరం చేయడానికి అధికారులు గ్రామంపై దృష్టి సారించాలి.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

మొగిళి, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్

గ్రామంలో తాగునీటి సమస్యపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తాం. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

తాడికల్(శంకరపట్నం),న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఎరుకల కులస్థులకు ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఆదుకోవాలని రాష్ట్ర ఎరుకల విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు కెమసారం తిరుపతి డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలంలోని తాడికల్‌లో శనివారం ఎరుకల విద్యార్థి, యువజన చైతన్య సదస్సు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని ఎరుకల కులస్థులు ఉపాధి కోల్పోయి, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి పందుల పెంపకం కోసం బంజరు భూములు కేటాయించాలని కోరారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పథకంలో అవకాశం కల్పించాలన్నారు. కుల వృత్తితో జీవనోపాధి పొందుతున్న వారికి పింఛను ఇవ్వాలన్నారు. మండల కేంద్రాల్లో పంది మాంసం విక్రయాలు చేసుకునేలా ఎరుకల బజార్లు ఏర్పాటు చేయాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని మండల కేంద్రాల్లో కుల సంఘం భవనాలకు స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు గంగ నర్సయ్య, సంపత్, మొగిళి, తిరుపతి, పురుషోత్తం, సాగర్, అనిల్ తదితరులున్నారు.



తాడికల్ సదస్సులో మాట్లాడుతున్న తిరుపతి

అధికారుల ఆకస్మిక తనిఖీ

తిమ్మాపూర్, న్యూస్‌టుడే: తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ఎండీ ఠాణా సమీపంలో ఉన్న మీసేవా కేంద్రాన్ని శనివారం సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలోని మీ సేవలో నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల కారణంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో పనినిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చిన పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీయం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, సమన్వయకర్త నరసింహారావులు పాల్గొన్నారు.



మీసేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

నెమళ్లకు చికిత్స

గన్నేరువరం, న్యూస్‌టుడే: మండలంలోని ఖాసీంపేట గ్రామంలో శనివారం విషగుళికలు తిని అపస్మారక స్థితికి వెళ్లిన నెమళ్లను స్థానికుల సమాచారం మేరకు పశువైద్య సిబ్బంది చికిత్స నిర్వహించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద పడిపోయిన నెమళ్లను గమనించిన స్థానికులు పశువైద్యాధికారి జేవీ స్వామికి సమాచారం అందించారు. ఆయన సిబ్బందితో వెళ్లి ప్రాణాపాయస్థితిలో ఉన్న నెమళ్లకు చికిత్స అందించారు. సాధారణ స్థితికి చేరుకున్న అనంతరం వాటిని విడిచిపెట్టారు.

నూతన ఉపకేంద్రం నిర్మాణానికి శ్రీకారం

గన్నేరువరం, న్యూస్‌టుడే: మండలంలో నూతనంగా నిర్మించబోతున్న 33/11కేవీ ఉప కేంద్రం స్థలాన్ని విద్యుత్తు శాఖ డీఈ చంద్రమౌళి శనివారం పరిశీలించారు. మండలంలోని గుండ్లపల్లిలో నూతనంగా నిర్మించబోయే చోట స్థలాన్ని గ్రామస్థులు గతంలోనే గుర్తించగా పంచాయతీ అధికారులు విద్యుత్తు శాఖ అధికారులకు అప్పగించారు. వ్యవసాయరంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న 24 గంటల విద్యుత్తులో రైతులకు లోఓల్టేజీ కారణాల వల్ల సమస్యలు తలెత్తకుండా దీనిని నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏఈ శ్రీనివాస్, ఏఈ రమేష్, ట్రాన్స్‌కో ఏడీ శ్రీనివాస్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి అనిల్, రైతులు ఉన్నారు.



భూమి పరిశీలనలో అధికారులు

మానకొండూర్

భాజపా బలోపేతానికి కృషి

దేవంపల్లి(మానకొండూర్), న్యూస్‌టుడే: భాజపా జిల్లా దళిత మోర్చా అధ్యక్షులుగా మండల పరిధిలోని దేవంపల్లికి చెందిన జీడి సదయ్యను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దళిత సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

మానకొండూర్, న్యూస్‌టుడే: జూనియర్ కళాశాల, పాఠశాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల కల్పించడానికి రూ.10 కోట్ల నిధులు కేటాయించామని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ కృషితో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాయి నుంచి మార్పులు రావడం మొదలవుతాయని అందుకు ఇంటర్ స్థాయి ఎంతో కీలకమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల కోసం రూ.10 కోట్లు కేటాయించామన్నారు. దశల వారిగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులు చేరుతారని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచాలని అందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాతంగి లింగయ్య, జడ్పీటీసీ సభ్యులు ఎడ్ల సుగుణాకర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లగల్ల నగేష్, ఆర్‌జేడీ సుహాసిని, ప్రిన్సిపల్ ఆంజనేయరావు, ఎంపీడీవో వెంకట్రాంరెడ్డి, తెరాస రాష్ట్ర నాయకులు జీవీ.రామక్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్‌లో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే రసమయి

క్రీడలతో పాటు చదువులో రాణించాలి

మానకొండూర్, న్యూస్‌టుడే: క్రీడలతో పాటు చదువులో రాణించాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కోరారు. మానకొండూర్ బాలుర ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఎన్‌జీపీఎస్‌వో, లక్ష్మి యూత్ సహకారంతో బ్లాక్ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఇందులో మూడు మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆయన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని కోరారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు కొనసాగాయి. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. గట్టుదుద్దెనపల్లి (ప్రథమ), గంగిపల్లి (ద్వితీయ) స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో ఎంపీపీ మాతంగి లింగయ్య, జడ్పీటీసీ సభ్యులు ఎడ్ల సుగుణాకర్, ఎంపీడీవో వెంకట్రాంరెడ్డి, తెరాస రాష్ట్ర నాయకులు జీవీ.రామక్రిష్ణారావు, జాతీయ యూత్ అవార్డు గ్రహీత కిరణ్, తెరాస మండల అధ్యక్షులు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఎన్‌జీపీఎస్‌వో వ్యవస్థాపకులు బొద్దుల శ్రావణ్, సాయిచిత్ర రాజు పాల్గొన్నారు.

సమాజ సేవకు ముందుకు రావాలి

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: సమాజ సేవ చేసేందుకు ప్రతీఒక్కరూ ముందుకు రావాలని అప్పుడే గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలంలోని రేపాకలో సింగిరెడ్డి రాజిరెడ్డి స్మారకార్థం నిర్మించిన బస్సు షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి జలాశయ నిర్మాణంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. మిషన్ భగీరథ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మూడు నాలుగు నెల్లో ఇంటింటికీ తాగునీరందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి, ఎంపీపీ అయిలయ్యాయాదవ్, జడ్పీటీసీ సభ్యుడు సిద్ధం వేణు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, సర్పంచి భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సాయితేజను అభినందిస్తున్న విద్యాధికారి, ఉపాధ్యాయులు

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

ముత్తారం(శంకరపట్నం), న్యూస్‌టుడే: మండలంలోని ముత్తారం ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న బండి సాయితేజ చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చాటాడు. ఇటీవల జమ్మికుంటలో రేయిన్‌బో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకృతికి సంబంధించిన చిత్రాలను వేసి, బహుమతి అందుకున్నాడు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ విద్యార్థిని మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.సునీత, ఉపాధ్యాయురాలు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

శంకరపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఐకమత్యంతో అందరూ గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తహసీల్దార్ బండి రాజేశ్వరి అన్నారు. మండలంలోని కల్వల గ్రామంలో శనివారం పౌరహక్కుల సమావేశం జరిగింది. ఇందులో ఆయన మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయన్నారు. భూ సమస్యలుంటే నేరుగా అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి తిరుపతిరెడ్డి, ఈవోపీఆర్డీ చండీరాణి, ఎంఈవో శ్రీనివాస్, పలు శాఖల అధికారులు అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బోడ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

మంత్రికి ఘన స్వాగతం

ఎల్‌ఎండీకాలనీ(తిమ్మాపూర్), న్యూస్‌టుడే: కరీంనగర్ శివారు మానేరు నదిపై రూ.148 కోట్ల వ్యయంతో నిర్మించబోయే తీగల వంతెన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మంత్రి ఈటల రాజేందర్‌లు హాజరయ్యారు. శనివారం తిమ్మాపూర్ మండలంలోని ఎల్‌ఎండీ కాలనీ ఎస్సారెస్పీ అతిథి గృహం వద్ద ఎమ్మెల్యేలు, నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, బొడిగె శోభ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరంలో గ్రామసభ

గన్నేరువరం, న్యూస్‌టుడే: సంసద్ ఆదర్శ్ గ్రామ యోజనలో భాగంగా అధికారులు, పాలకవర్గ సభ్యులతో శనివారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంసద్ ఆదర్శ్ గ్రామ యోజనలో భాగంగా గన్నేరువరంను కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ వినోద్‌కుమార్ దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. గన్నేరువరం అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా కృషిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి, కార్యదర్శి, అధికారులు, తదితరులు ఉన్నారు.

నుస్తులాపూర్‌లో...

నుస్తులాపూర్(తిమ్మాపూర్),న్యూస్‌టుడే: మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. దీనికి తహసీల్దార్ జగత్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై పహానీల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో ఏవైనా తప్పులుంటే అర్జీదారులు తిరిగి అర్జీ పెట్టుకుంటే సరిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

హరితహారాన్ని విజయవంతం చేయాలి

ఎల్‌ఎండీ కాలనీ(తిమ్మాపూర్), న్యూస్‌టుడే: జనవరి 6వ తేదీన నిర్వహిస్తున్న మినీ హరితహారాన్ని మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి విజయవంతం చేయాలని శిక్షణ ఐఏఎస్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎల్‌ఎండీకాలనీలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో శనివారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు తమ సహచర ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పవన్‌కుమార్, మండల విద్యాధికారి లక్ష్మణ్‌రావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శిక్షణ ఐఏఎస్ ప్రావీణ్య

ఉపాధి పనుల్లో లోపాలు

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడి
- సిబ్బందిని మందలించిన డీఆర్డీవో

శంకరపట్నం, న్యూస్‌టుడే: శంకరపట్నం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 10వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పలు లోపాలు వెలుగు చూశాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ఫిబ్రవరి 2017 నుంచి అక్టోబరు 2017 వరకు రూ.2,18,49,622 విలువ గల 1852 'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు వివరాలు వెల్లడించారు. పనుల్లో లోపాలను ప్రజావేదికలో చదివి, వినిపించారు. మండలంలో నిర్వహించిన కార్యక్రమానికి డీఆర్డీవో వెంకటేశ్వర్‌రావు, ఏపీడీ రాంరెడ్డి హాజరై తనిఖీ నివేదికలను వివరించారు. ఎరడపల్లి గ్రామంలో పనులు కల్పించడం లేదని తనిఖీ బృందం వెల్లడించింది. పనుల వివరాలు, వేతనాల చెల్లింపులు జాబ్‌కార్డుల్లో పేర్లు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చూపుతన్నారని పేర్కొన్నారు. గ్రామంలో శశ్మాన వాటిక నిర్మాణం పూడ్చివేసినట్లు, హరితహారం కింద నాటిన మొక్కలు పూర్తిస్థాయిలో చనిపోయినట్లు చెప్పారు. ధర్మారంలో క్షేత్రసహాయకుడు కూలీల సంతకాలు లేకుండానే వేతనాల చెల్లింపులు చేసినట్లు, మొక్కలు నాటిన ప్రదేశంలో గుంతలు తవ్వకాలు చేపట్టనట్లు తేల్చారు. రాజాపూర్‌లో క్షేత్రసహాయకుడు జాబ్‌కార్డులు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. మస్టర్ జాబితాలో నమోదు కాని వారికి కూలీ డబ్బులు చెల్లింపులు చేసినట్లు గుర్తించారు. కొత్తగట్టులో జాబ్‌కార్డుల రోజువారీ ప్రక్రియ, పని డిమాండ్, రికార్డుల నిర్వహణ లేదన్నారు. కాచాపూర్‌లో కొలతల పుస్తకాలు తనిఖీ బృందానికి అప్పగించనట్లు వివరించారు. అర్కండ్లలో పని ప్రదేశంలో కొలతలు వేయడం లేదన్నారు. ఇప్పలపల్లిలో పాత మస్టర్ పత్రాలు కూలీలకు వినియోగిస్తున్నట్లు బృందం తెలిపింది. తాడికల్‌లో పంట కాలువ నిర్మాణ పనిలో కొలతల వ్యత్యాసంతో కూలీలకు వేతనాలు చెల్లింపులు చేశారన్నారు. పనుల నిర్వహణ రికార్డులు, మొక్కలు నాటిన ప్రదేశాన్ని గుర్తించిన విధంగా కాకుండా వేరే స్థలంలో నాటినట్లు, కూలీలకు డబ్బులు చెల్లింపుల్లో చేసిన తప్పులను వేదిక ముందుంచారు. మెట్‌పల్లి గ్రామంలో ఉపాధి పనుల రికార్డుల నిర్వహణ, హరితహారం కింద నాటిన మొక్కలకు రక్షణ కరవై చనిపోయినట్లు, జాబ్ కార్డుల్లో పేర్ల నమోదు, పలు పనుల కొలతల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించడంతో క్షేత్రసహాయకురాలు, సిబ్బందిని డీఆర్డీవో మందలించారు. పలు గ్రామాల్లో ఉపాధిహామీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులలో సిబ్బంది నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఏడాదిగా ఉపాధిహామీ కింద బావి నిర్మాణం చేసినా రూపాయి బిల్లు కూడా రాలేదని రైతు అశోక్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పరిష్కరించాలని డీఆర్డీవో ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని 19 గ్రామాల్లో రూ.2.84 లక్షల విలువైన పనుల్లో అవకతవకలు జరిగినట్లు వెల్లడించారు. మెట్‌పల్లి గ్రామంలో అత్యధికంగా రూ.82,594 విలువ గల పనుల్లో లోపాలు, పనుల కొలతలు, వేతనాల చెల్లింపుల్లో తేడాలు ఉండటంతో రికవరికీ ఆదేశించారు. వంకాయగూడెం, అర్కండ్ల గ్రామాల్లో అక్రమాలు జరగలేదని అధికారులు గుర్తించారు. తక్కువగా ముత్తారం గ్రామంలో రూ.152 లెక్కకు రాలేదని వెల్లడించారు. జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, ఏపీడీ రాంరెడ్డి, ఎంపీడీవో కుమారస్వామి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పర్శరాములు, ఎంపీటీసీ సభ్యుడు ఓదేలు, సర్పంచులు రమాదేవి, లచ్చమ్మ, మహిపాల్, విజిలెన్స్ సహాయ అధికారి శ్రీనివాసచారి, ఏపీవో శారద, ఎస్సార్పీ నవీన్, డీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ సిబ్బందిని మందలిస్తున్న డీఆర్డీవో వెంకటేశ్వర్‌రావు

వేములవాడ

జనవరి 2న గ్రామసభలు

బోయినపల్లి, న్యూస్‌టుడే: జనవరి 2న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభలు నిర్వహించాలని ఈవోపీఆర్డీ గంగాతిలక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, గతంలో చర్చించిన అంశాలు ఇతర పనులపై సభలు నిర్వహించాలని చెప్పారు. తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

వెంకట్రావుపేట (మేడిపల్లి): మండలంలోని వెంకట్రావుపేటలో గ్రామజ్యోతి కమిటీలకు శనివారం మండల సాక్షరభారత్ సమన్వయకర్త శోభ శిక్షణ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏడు కమిటీలకు ఆమె వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కమిటీలు కీలకం కావాలని కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కొండాపూర్ (మేడిపల్లి): మండలంలోని కొండాపూర్‌కు చెందిన ఉశకోల మల్లేశం, జక్కుల మల్లేశంలకు రూ. 60 వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం తెరాస నాయకులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతోందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముక్కెర గంగాధర్, మండల తెరాస అధ్యక్షుడు సుదవేని గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.



ర్యాలీ తీస్తున్న దృశ్యం

స్వచ్ఛత అందరి బాధ్యత

వేములవాడ, న్యూస్‌టుడే: పట్టణంలో స్వచ్ఛత మనందరి బాధ్యత అని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ నామాల ఉమ అన్నారు. శనివారం స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయం నుంచి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తడిపొడి చెత్తను వేరు చేయాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తిచెప్పి, మరుగుదొడ్లు వాడుకోవాలన్నారు. అందరు స్వచ్ఛతపై పోరాడితేనే స్వచ్ఛ వేములవాడ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తేజం కోసం విరాళాలు

మేడిపల్లి, న్యూస్‌టుడే: మేడిపల్లి మండలం కొండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల కోసం పలువురు విరాళాలు అందజేశారు. శనివారం మండల తహసీల్దార్ వెంకటేశ్ రూ. 5,000, మేన్నేని తిరుమల్ రావు రూ. 5,000, సత్యసాయి సేవా సమితి రూ. 2,500, ప్రధానోపాధ్యాయుడు మానుపాటి బన్న రూ. 1,000, ఉపాధ్యాయుడు లింగారెడ్డి, పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు యాగండ్ల మల్లేశం, ఉపాధ్యక్షురాలు కరబూజ జ్యోతి, చింతకింది శేఖర్, ఈరవేని వెంకవ్వ రూ. 500 చొప్పున అందజేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తేజం కింద సాయంకాలం ప్రత్యేక తరగతుల కోసం స్నాక్స్ అందజేసేందుకు విరాళాలు ఇవ్వాలని కోరగా పలువురు స్పందించారు.

లంబాడీలపై ఆదివాసుల దాడి అరాచకం

చందుర్తి: లంబాడీలపై ఆదివాసుల దాడి అరాచకమని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు భూక్య హజునాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీర మదన్‌లాలు అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీ సోదరులపై జరుగుతున్న భౌతిక దాడులు సహించేది లేదన్నారు. వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలశాఖ అధ్యక్షుడు భుక్య అమృత్‌లాల్, ప్రధాన కార్యదర్శి రవి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురి పట్టివేత

వేములవాడ గ్రామీణం: వేములవాడ మండలంలోని మారుపాక గ్రామ పంచాయతీ పరిధిలోని చీర్లవంచ పునరావాస ప్లాట్లలో పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకొని వారి నుంచి రూ. 38,700లు, రెండు ద్విచక్ర వాహనాలు, 4 చరవాణిలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతిభ పోటీల్లో సత్తా

- వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు
- అభినందించిన అధికారులు, ఉపాధ్యాయులు

కోనరావుపేట, న్యూస్‌టుడే

వారంతా పేద విద్యార్థులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీయటానికి, పోటీతత్వం పెంచటానికి నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వందల మందితో పోటీ పడ్డారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అధికారుల నుంచి బహుమతులను అందుకున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ ప్రతిభ పోటీలలో సత్తాచాటిన విద్యార్థులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

రాష్ట్రస్థాయిలో రాణించటమే లక్ష్యం: *గెంటె సౌమ్య, 10వ తరగతి, మామిడిపల్లి*



ఉన్నత పాఠశాలలో 10వ తరగతి తెలుగు మాధ్యమం చదువుతున్నాను. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో పాల్గొని సత్తాచాటింది. జిల్లా స్థాయికి ఎంపికై అక్కడ నిర్వహించిన గణితం పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఉపాధ్యాయుల సహకారంతో రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావటమే తన లక్ష్యమని సౌమ్య పేర్కొంది.

జిల్లా విద్యాధికారితో బహుమతి అందుకోవడం మరువలేనిది

– ఉప్పుల అభినయ, 7వ తరగతి, సుద్దాల



స్థానిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న అభినయ జిల్లా స్థాయిలో ప్రపంచ తెలుగు మహాసభల ప్రతిభ పోటీలలో పాల్గొంది. జిల్లా స్థాయిలో నిర్వహించిన జూనియర్స్ విభాగంలో తెలుగుభాష పరిరక్షణ-విద్యార్థుల పాత్ర అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. జిల్లా విద్యాధికారి రాధాకిషన్ చేతుల మీదుగా బహుమతి, మెమోంటో, ప్రశంస పత్రం అందుకోవటం మరువలేనిదని అభినయ వెల్లడించింది.

పోటీతత్వం పెరగటానికి దోహదం: *సర్దాని సాహితి, 9వ తరగతి, ఆదర్శ పాఠశాల*



కోనరావుపేట ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి ఆంగ్లమాధ్యమంలో చదువుతున్న సాహితి జిల్లా స్థాయిలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులు-పరిరక్షణ, యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొందింది. పోటీలలో సత్తా చాటడంతో జేసీ యాస్మిన్‌బాషా అభినందించారు. నిర్వాహకులు రూ. 3వేల నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థి దశలోనే పోటీల్లో పాల్గొనడంతో పోటీతత్వం పెరగటానికి దోహదపడుతుందని ఆమె తెలిపింది.

జిల్లాస్థాయిలో రాణించడం సంతోషంగా ఉంది: *గడప నితీష్, 10వ తరగతి, సుద్దాల*



తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చటంతో జిల్లాస్థాయికి ఎంపికయ్యాడు. జిల్లాస్థాయి పోటీలలో సత్తా చాటి ద్వితీయస్థానంలో నిలిచాడు. దీంతో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అభినందించి జ్ఞాపికలు అందజేశారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీలలో రాణించేలా కృషి చేస్తానని నితీష్ స్పష్టం చేశారు.

ఎల్లంపల్లి జలాలను రిజర్వాయర్లకు వెంటనే తరలించాలి

బావుసాయిపేట (కోనరావుపేట), న్యూస్‌టుడే: శ్రీపాద ఎల్లంపల్లి జలాలను బండపల్లి, బావుసాయిపేట శివారు లచ్చపేట రిజర్వాయర్లకు వెంటనే తరలించి రైతులకు సాగు నీరు అందించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయిపేటలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు నేటికి భూ పరిహారం కొలిక్కి రాలేదని ఆరోపించారు. మల్కపేటలో ఏడాది క్రితం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతుండగా ఎల్లంపల్లి పనులు ఏళ్లుగా ఎందుకు ముందుకెళ్లటం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా గ్రామానికి చెందిన బూస్స మల్లేశం సకల జనుల సమ్మె యాత్రలో పాల్గొని మృతి చెందగా అంతక్రియల్లో ఎంపీ వినోద్‌కుమార్ పాల్గొన్నారని గుర్తు చేశారు. తెరాస తెలంగాణ ఉద్యమ పార్టీగా చెప్పుకునే వినోద్‌కుమార్ మృతిచెందిన మల్లేశం కుటుంబాన్ని ఆదుకోకపోవటం బాధగా ఉందన్నారు. ప్రభుత్వ ఫలాలు, సంక్షేమ పథకాలు అర్హులకు, సామాన్యులకు


మాట్లాడుతున్న టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు మనోహర్‌రెడ్డి

అందటం లేదని, అధికార పార్టీ సభ్యులకే చెందుతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించటానికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ట్రాక్టర్లు ఒక్కటి కూడా రైతులకు అందటం లేదని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నందుగౌడ్, అశోక్, ప్రకాష్‌నాయక్, శ్రీనివాస్, సత్తయ్య, లక్ష్మారెడ్డి, కరీం, దీపు, ప్రభాకర్, సాగర్, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల వివరాలు ఇవ్వని వారికి నోటీసులు

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వేములవాడ మండలంలో 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసి ఎన్నిక ఖర్చుల వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయని 27 మంది నాయకులకు నోటీసులు జారీ అయ్యాయి. ఈ మేరకు మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తూ ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎన్నికలు జరిగిన 45 రోజుల్లో ఖర్చుల వివరాలు ఎన్నికల సంఘానికి అందజేయాల్సి ఉంది. జడ్పీటీసీకి పోటీ చేసి ఓటమి పొందిన ఎర్రెల్ల నారాయణ, నేదూరి బాబు, బొడ్డు రాములు, నేదూరి రమేశ్, ఎల్ల శ్రీనివాస్, తాండ్రాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసిన కంకణాల శేఖర్‌బాబు, ముత్త మహేశ్, ముడికే నరేశ్, దండుగుల జ్యోతి, బొజ్జ భారతి, విశ్వనాథం సంగీత, కాసర వేణి సత్తవ్వ, కదిరె శ్రీనివాస్, పుష్పలత, ఎరెల్లి లత, పాలకుర్తి సరిత, బొడ్డు నాగరాజు, చంద్రగిరి లక్ష్మి, మల్లవేని సురేశ్, మంద నారాయణ, గోలి విష్ణుకిరణ్‌రెడ్డి, నాగుల వేణుగోపాల్, బూర మల్లయ్య, ఎదురుగట్ల నాయకమ్మ, జింక సునిత, తీగలప్రవీణ్‌లు నోటీసులు అందిన వారిలో ఉన్నారని శనివారం ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


చందుర్తిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

చందుర్తి, న్యూస్‌టుడే: చందుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి కొడిమ్యాల సత్యనారాయణ, పీఆర్టీయూ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాసాచారిలు శనివారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. వెంటనే సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, 11వ పీఆర్సీకి కమిటీని వెంటనే నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకిషన్, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, పీఆర్టీయూ మండల నాయకులు కొడకంటి తిరుపతి, వికుర్తి లక్ష్మీనారాయణ, బొడిగె కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సీఐగా వెంకటస్వామి బాధ్యతల స్వీకరణ


సీఐ వెంకటస్వామి

వేములవాడ, న్యూస్‌టుడే: వేములవాడ పట్టణ సీఐగా ఎన్. వెంకటస్వామి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణ సీఐగా పని చేస్తున్న ఎ. శ్రీనివాస్ డీసీఆర్‌బీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సిరిసిల్ల స్పెషల్ బ్రాంచి సీఐగా పని చేస్తున్న ఎన్. వెంకటస్వామి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిసెంబర్ 31న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. రోడ్లపై యువత మత్తులో అల్లరిచేస్తే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సుజాతపై దాడులకు ఖండన

సిరిసిల్ల(విద్యా విభాగం),: సామాజిక ఉద్యమకారిణి, రచయిత, విద్యావేత్త అయిన డా. ఎస్. సుజాతపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన నిరసన తెలిపే హక్కును వాడుకున్నందుకు ఆమెపై అప్రజాస్వామ్యమైన చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన ఆమె సాగించే పోరుకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు.

వేములవాడ

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ

వేములవాడ: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరచినందుకు కళాశాల ప్రిన్సిపల్ వి.సత్యవర్ధన్‌రావు, అధ్యాపకులు అభినందించారు. అగ్రహారం డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు పి.శ్రీనివాస్, పి.మీనాక్షి, ఎన్.మానస, ఎం.శిరీష, బి.సుజాతలు ద్వితీయ స్థానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. అధ్యాపకులు లక్ష్మణ్, కృష్ణయ్య, మహేందర్, లత పాల్గొన్నారు.


అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

● పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి ● నగర పంచాయతీ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్

వేములవాడ, న్యూస్‌టుడే

పట్టణంలో అక్రమ నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అక్రమంగా నిర్మించిన భవంతులను కూడా కూల్చివేస్తాం. వేములవాడ పట్టణం ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో నిత్యం భక్తుల రద్దీ ఉంటుంది. అందు వల్ల పారిశుద్ధ్య సమస్యపై కూడా ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ఆస్తి పన్ను వసూలు చేస్తున్నట్లుగానే నగర పంచాయతీలో సేవలన్ని పారదర్శకంగా అందిస్తామని కమిషనర్ ఎ.జగదీశ్వర్‌గౌడ్ వెల్లడించారు. ఇటీవల నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనతో 'న్యూస్‌టుడే'తో ముఖాముఖి.

ముఖాముఖి



న్యూస్‌టుడే: పట్టణంలో అక్రమ నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు?

కమిషనర్: వేములవాడ పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతారం. ఎవరైనా సరే అనుమతి తీసుకుని నిర్మాణాలు చేపట్టాలి. లేని వాటిని గుర్తిస్తున్నాం. నోటీస్‌లు జారీ చేస్తున్నాం. నిర్మించిన భవంతులను కూల్చివేస్తాం.

న్యూస్‌టుడే: పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించకుండా మూలవాగు, స్థానికంగానే పోస్తున్నారు. కాని తరలిస్తున్నట్లు డీజిల్ ఖర్చులు చూపుతున్నారని ప్రతి సర్వసభ్యసమావేశంలో సభ్యులు నిలదీస్తున్నారు. దీనిపై మీ అభిప్రాయం?

కమిషనర్: చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నాం. డీజిల్ వ్యయంలో అవకతవకలకు పాల్పడినట్లైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం.

న్యూస్‌టుడే: పట్టణంలో అభివృద్ధి పనుల కోసం ఏడాది కిందట రూ.6 కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించకపోవడానికి కారణమేమిటి?

కమిషనర్: వాటికి సంబంధించిన టెండర్లు, ఒప్పందాలు పూర్తయ్యాయి. మిషన్ భగీరథలో చేసే పనుల్లో ఇబ్బందులు కాకుండా భగీరథ పనులు పూర్తయ్యాకా ప్రారంభిస్తాం. మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

న్యూస్‌టుడే: వేసవి ప్రారంభం కాకముందే పలు వార్డులో నీటి సమస్య మొదలైంది. తాగునీటి ఎద్దడి నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కమిషనర్: పట్టణంలో నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ.20 లక్షలతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. కౌన్సిల్ ఆమోదంతో ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం.

న్యూస్‌టుడే: వేములవాడ పట్టణ నడిబొడ్డున ఉన్న పంట కాల్వ మురుగు కాల్వగా మారిపోయింది. పంట కాల్వను మళ్లించేందుకు రూ.2.32 కోట్లు మంజూరైనా పనులు చేపట్టకపోవడానికి కారణం?

కమిషనర్: నిధులు మంజూరయ్యాయి. సాంకేతిక పరమైన సమస్యలతో ఆగిపోయింది. నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి చేయాల్సిన పని అది. పంట కాల్వ కొలతలు మారాయి. మరిన్ని నిధులు అవసరం ఉండటంతో ఆలస్యమవుతుంది.

న్యూస్‌టుడే: రాజన్న ఆలయానికి ప్రతినిత్యం పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఏవిధమైన చర్యలు తీసుకొంటారు?

కమిషనర్: ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పోగైన చెత్తను తొలగిస్తున్నాం. పట్టణంలోనూ పారిశుద్ధ్యం అదుపులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. కాల్వల్లో పేరుకుపోతున్న మురుగును తొలగిస్తున్నాం. బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నాం. వార్డుల్లో దోమల నిర్మూలన కోసం ఫాగింగ్ చేస్తున్నాం.

న్యూస్‌టుడే: నగర పంచాయతీలో పనిచేసే కార్మికులు పలువురు నాయకులు, అధికారుల ఇళ్లల్లో పని చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారిని వెనక్కి తీసుకువచ్చే అవకాశం ఉందా?

కమిషనర్: ఇప్పటికే చాలా మంది కార్మికులను వెనక్కి తీసుకువచ్చాం. నాయకులు, అధికారుల ఇళ్లల్లో పని చేసేందుకు మేము పంపించడం జరగదు.



వేములవాడ భవిత కేంద్రంలో కేకు కోసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

భవిత కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు

వేములవాడ గ్రామీణం: వేములవాడలోని భవిత కేంద్రంలో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలకు బెలూన్లతో అలంకరించి కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో సురేశ్, భవిత కేంద్రం ప్రత్యేక బోధకురాలు జయలక్ష్మి, ఫిజియోథెరఫీ వైద్యుడు శ్రీనివాస్, వైకల్యం చిన్నారులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు సన్మానం చేస్తున్న దృశ్యం

ఆలయ ఉద్యోగులకు సన్మానం

వేములవాడ, న్యూస్‌టుడే: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. ఆలయంలో సేవాధార్‌గా పనిచేస్తున్న పాశం కొమురయ్య, స్వీపర్‌గా పని చేస్తున్న కోరెపు మల్లమ్మలు పదవీవిరమణ చేయగా వారిని ఆలయ ఉద్యోగులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి స్వామివారి చిత్రపటాలు, ప్రసాదలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏఈవో దేవేందర్, స్థానాచార్యుడు గోపన్నగారి శంకరయ్య, పర్యవేక్షకులు నటరాజ్, వరి నర్సయ్య, శ్రీరాములు, రంగారావు, పెర్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

అనంతపల్లిలో అధికారుల పర్యటన

అనంతపల్లి(చందుర్తి): చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా విషజ్వరాల బారిన పడగా శనివారం చందుర్తి ఈవోపీఆర్డీ శైలజరాణి, వైద్యాధికారి సుమన్ మనోహర్‌లు గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో వారు పర్యటించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంధ్య, సర్పంచి ఐతం దేవేంద్ర, చందుర్తి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు ఉప కేంద్రాలను నిర్మించాలి: ఆది శ్రీనివాస్

కోనరావుపేట: కోనరావుపేట, నిమ్మపల్లి గ్రామాలలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించటానికి వెంటనే సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపట్టాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనరావుపేటలో శనివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని, లోఓల్టేజీ సమస్యతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గటంతో మండల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. నిమ్మపల్లిలో నాలుగేళ్ల క్రితం 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.36 కోట్ల నిధులు మంజూరు కాగా ఎంపీ, ఎమ్మెల్యే ప్రొటోకాల్ వివాదంతో గ్రామానికి చెందిన రైతు భూమి పూజ చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత పాలకుల నిర్లక్ష్యంతో నిధులు రద్దైనట్లు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేలా ప్రభుత్వం వెంటనే సబ్‌స్టేషన్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఆయన వెంట భాజపా నాయకులు వెంకటి, రామచంద్రం, మానుక సత్యం, రాములుగౌడ్, చంద్రమౌళి, లింబాద్రిగౌడ్, రమేశ్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి



మానాలలో సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

వేములవాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వేములవాడ మండలంలోని హన్మాజీపేటలో శనివారం మండల అధికారుల బృందం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. దళిత కాలనీలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ మునిందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరు అంటరానితనం పాటించిన నేరమవుతుందన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థులు కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి గొర్రె రాజవ్వ, ఉప సర్పంచి శేఖర్, వార్డు సభ్యులు, అంబేడ్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విలాసాగర్(బోయినపల్లి): విలాసాగర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ అధికారులు శనివారం నిర్వహించారు. దళితులపై వివక్ష చూపడం, రెండు గ్లాసుల పద్ధతి నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దళితుల అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి జోగు రవీందర్, వీఆర్వోలు రవీందర్, గోపి పాల్గొన్నారు.

కొలనూర్ (కోనరావుపేట): కోనరావుపేట మండలం కొలనూర్‌లో పౌర హక్కుల దినోత్సవం గ్రామసభను శనివారం ఉప తహసీల్దార్ జె.మల్లయ్య నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులకు సమాన హక్కులు కల్పించిందన్నారు. అందరికి దేవాలయాలలోకి ప్రవేశించే హక్కు ఉందని పేర్కొన్నారు. అంటరానితనం పాటించడం నేరమన్నారు. సమావేశంలో సర్పంచి రషీద్, వార్డు సభ్యులు, దళిత సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మానాల(రుద్రంగి): రుద్రంగి మండలం మానాలలో శనివారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేశ్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లో అంటరాని తనం నిర్మూలించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలన్నారు. ఎవరైనా కులం పేరుతో దూషిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే మానాలలో ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన సందర్భంగా రైతులకు పలు అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ డ్రైవర్ల తీరుపై గ్రామస్థుల ఆగ్రహం

కొలనూర్ (కోనరావుపేట), న్యూస్‌టుడే: కోనరావుపేట మండలం కొలనూర్‌లో టిప్పర్ డ్రైవర్ల తీరుపై గ్రామస్థులు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కపేటలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి మట్టిని తరలిస్తున్న టిప్పర్ల డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లటంతో చిన్నారి త్రుటిలో ప్రమాదం నుంచి బయట పడటంపై స్థానికులు భయాందోళనకు గురయ్యారు. టిప్పర్ల డ్రైవర్లకు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన పద్ధతి మార్చుకోవటం లేదని మండిపడ్డారు. టిప్పర్ల డ్రైవర్ల నిర్లక్ష్యంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు.